ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
ఆదివారం, అక్టోబర్,19,2025
పేజీలు : 8

## బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగాలి

అల్వాల్, అక్టోబర్ 18 (ప్రజాదర్బార్): బీసీలకు న్యాయం జరిగే వరకు మన పోరాటం కొనసాగాలని, మన హక్కులు మనమే సాధించాలని, సమానత్వం కోసం బీసీ గౌరవం కోసం అందరూ ఏకతా భావంతో బందును విజయం చేద్దామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ వద్ద 42 శాతం బీసీ రిజర్వేషన్ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ఉద్యమానికి మద్దతుగా ఆయన ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు.

# బీసీ బందు సంపూర్ణం

### -స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు ప్రైవేటు ప్రభుత్వ రంగ సంస్థల బంద్ - అన్ని పార్టీల సంపూర్ణ మద్దతు

బూర్గంపాడు ప్రజాదర్బార్ అక్టోబర్ 18 తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన బీసీల రిజర్వేషన్ 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టులో స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు హైకోర్టులోనే తేల్చుకోవాలని తెలపడంతో రాష్ట్ర బీసీ సంఘాల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా శనివారం బంద్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా బందు సంపూర్ణంగా బంద్ పాటించారు. వ్యాపార సంస్థలు, ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు స్వచ్ఛందంగా బంధు ప్రకటించి బీసీలకు మద్దతుగా నిలిచారు. బీసీ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో , సారపాక ప్రధాన కూడలిలో బిసి నినాదాలతో బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42% రిజర్వేషన్లను యధావిదంగా కొనసాగించాలని నినాదాలు చేశారు. హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాల సమావేశం ద్వారా ప్రభుత్వానికి బీసీ బిల్లును పంపించి చట్టబద్ధత చేయించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కుల గణన



సంపూర్ణంగా జరిగిన తరువాతనే రిజర్వేషన్లు ప్రకటించిన కూడా తమకు వచ్చే వాటాను కూడా చట్టంలోని లుసుగులను సాకుగా చూపుతూ తమకు అన్యాయం చేయడం సరైనది కాదని ఆరోపించారు. తమ వాట తమకే చెందేలా అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు, న్యాయస్థానాలు పునర్ ఆలోచించి రాజ్యాంగంలోని చట్టాలకు అనుగుణంగా షెడ్యూల్లోని సవరణలు చేపట్టే వెసులుబాటును సమిష్టిగా వినియోగించుకుని తమకు న్యాయబద్దంగా దక్కే వాటాను అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 56.7% ఉన్న బీసీలకు అన్యాయం చేస్తే రాబోయే రోజుల్లో అన్ని పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీ ఉద్యమం చేపడతారని మరో తెలంగాణ ఉద్యమంలో రూపు దాల్చకముందే తమ వాట తమ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అఖిల పక్షాలు బందుకు మద్దతు ఇచ్చినట్లుగానే తమకు వ్యతిరేకంగా పిటిషన్ వేసే వారిని ఒప్పించేలా అన్ని రాజకీయ పార్టీ ప్రయత్నించాలని అప్పుడే బీసీలపై మీకున్న ప్రేమను తెలియజేసిన వారవుతారని అన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్, కేంద్రంలో అధికారం ఉన్న బిజెపిలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో జండాలతో బందులో పాల్గొనడమే కాకుండా అజెండాతో బీసీలకు 42% రిజర్వేషన్లు అందించేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. బీసీలు చేసే ఈ శాంతియుత పోరాటంలో న్యాయం జరిగే వరకు తమ వెంట ఉన్న పార్టీలకే భవిష్యత్తులో మనుగడ ఉంటుందనేది తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఐక్యవేదిక నాయకులు, కార్యకర్తలు, అఖిలపక్ష నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి 42%రిజర్వేషన్కు మద్దతు తెలిపి బందు లోపాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు

ప్రజా దర్బార్ కందుకూర్.. అక్టోబర్ 18సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ 42 శాతం రిజర్వేషన్ల కోసం నిన్న రాజభవన్ ముట్టడి సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మరియు రాష్ట్ర నాయకత్వం జిల్లా కార్యదర్శి పార్టీ నాయకులపై పోలీసులకు నిరసనగా ఈరోజు కందుకూరు చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించ డం జరిగింది అనంతరం రాస్తారోకో రెండు గంటల పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుట్టి బాల్రాజ్ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బాక రామ చందర్ మాట్లాడుతూ నూటికి ఏడు శాతంగా ఉన్న అగ్రవర్ణా ల 10% రిజర్వేషన్లు నూటికి 93% కున్న ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 శాతం ఎన్ని రకంగా వర్తిస్తుందని వారు ప్రశ్నించారు రాష్ట్రంలో కులగలను ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 62 శాతంగా బీసీలు ఉండని లెక్క తేల్చారు కేవలం 42 శాతం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని రాష్ట్రపతికి పంపించగా వారు జీవో నెంబర్ 9నే గవర్నర్ గారికి పంపించడం జరిగింది కానీ గవర్నర్ గారు దాని ఆమో దించకుండా పెండింగ్లో పెట్టడం వల్ల బీసీలకు న్యాయం




జరిగింది హైకోర్టులో రెడ్లు పిటిషన్ వేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు రాకు కుండ అడ్డుకున్నారని ఇలాగే కొనసాగితే ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాభాలో 62 శాతంగా ఉన్న బీసీలకు వారి జనాభాప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేసి తెలంగాణ ఉద్యమం కంటే కూడా బహుజన్ లను కలుపుకుపోయి ప్రభుత్వాలకు అడ్డుకున్న వారికి తగిన బుద్ధి చెప్తామని 42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు పోరాటం కొనసాగిస్తామని బీసీలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుంది పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కుమార్ శ్రీను గౌర శ్రీశైలం నోముల నరసింహ సిద్ధం అంజయ్య గండు మహేందర్ సతీష్ మాదారం నరసింహ కాకి మధు రావుల కృష్ణ పోల్కం కాళిదాస్ సిఐటియు నాయకులు శేఖర్ సిపిఎం పార్టీ కందుకూరు మండలం కార్యదర్శి బుట్టి బాలరాజ్సిపిఎం పార్టీ నాయకులు సీనియర్ నాయ కులు ముదిరాజ్ గ్రామ సంఘం నాయకులు దితరులు బిసి బంద్ కార్యక్రమంలో సంపూర్ణ మద్దతు తెలిపిన సిపిఎం పార్టీ బీసీ బందును విజయవంతం చేశారు

## డీపీఆర్వో నియామకం పట్ల టియుడబ్ల్యూజే హర్షం

జగిత్యాల, ప్రతినిధి అక్టోబర్ 18: (ప్రజా దర్బార్) గత కొంతకాలంగా జిల్లాలో పౌర సంబంధాల అధికారి పోస్టు ఖాళీగా ఉండగా శనివారం జెడ్పి డిప్యూటీ సీఈవో పల్లికొండ నరేష్ ను నూతన డిపిఆర్ఓ గా పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 రోజుల క్రితం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఐజేయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, సంపూర్ణ చారి, ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ, సీనియర్ రిపోర్టర్ మదన్మోహన్, రాజు తదితరుల తో ధర్మపురి క్యాంపు కార్యాలయంలో కలిసి డిపిఆర్ఓ ను నియమించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పౌర సంబంధాల అధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పత్రికల ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో అందడం లేదని, అదేవిధంగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే మంత్రులు, ఇతర అధికారుల సమాచారం కూడా పాత్రికేయులకు సరైన సమయంలో చేరడం లేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. స్పందించిన మంత్రి అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి వారం రోజుల్లో కొత్త డి పి ఆర్ ఓ నియామకాన్ని చేపడుతామని ఇచ్చిన హామీ మేరకు ఈ నియామకం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన బిసిల బంద్

యాదాద్రి(అక్టోబర్ 18)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్: బిజెపి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ సందర్భముగా రాష్ట్ర వ్యాప్త బిసి బంద్ లో బాగంగా రాస్తారోకో నిర్వహించి పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు ట్ట బద్దత లేని బిసిలకు 42% రిజర్వేషన్లకై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, రిజర్వేషన్లు అమలు పర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోల్ల సుదర్శన్ రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి జిల్లా నాయకులు రాచకొండ కృష్ణనాయకులు మైసోళ్ల మత్స్యగిరి, బుంగపట్ల మహేష్,పుల్లయ్య,మందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష పరిశోధనలో కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ విద్యార్థుల ఘనత

## -విజయవంతంగా కెఎల్ఎస్ఏటీ-2, క్యాన్‌సాట్, కెఎల్‌జేపీసీ ఉపగ్రహాల ప్రయోగం

హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా దర్బార్) : విద్యార్థుల ఆధ్వర్యంలో అంతరిక్ష సాంకేతికత, పరిశోధనలో కొత్త మైలురాయిగా, కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ(కెఎల్ ఈఎఫ్) విద్యార్థులు రూపొందించిన మూడు ఉపగ్రహాలను కెఎల్ఎస్ఎటి-2(2యూ క్యూబ్ సాట్), కె.ఎల్.జె.సి(లైట్ వెయిట్ పికో బెలూన్ శాటిలైట్) కాన్సట్(4యూ మోడ్యూల్) విజయవంతంగా ప్రయోగించిందని కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ చాన్సలర్ ఇంజి కొనేరు సత్యనారాయణ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘట్టం విశ్వవిద్యాలయం స్వదేశీ అంతరిక్ష సాంకేతికత, పరిశోధనలో ఉన్నతత సాధించాలనే లక్ష్యానికి చారిత్రాత్మక ముద్ర వేసిందన్నారు. విద్యార్థుల ఉపగ్రహ ప్రాజెక్ట్‌లో భాగంగా రూపొందించిన ఈ కార్యక్రమాన్ని ఆర్.ఎఫ్, మైక్రోవేవ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లోని కె.ఎల్.ఎస్.ఎ.టి టీమ్ ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర విజ్ఞాన సాంకేతిక మండలి(ఏపీకాస్ట్), రెడ్‌వింగ్(రెడీయింగ్)



సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణ రాజు, భూపతి రాజు శ్రీనివాస వర్మ, కేంద్ర ఉక్కు, భారి పరిశ్రమల శాఖ రాష్ట్ర మంత్రి కొనేరు సత్యనారాయణ, కేఎల్ఈఎఫ్ అధ్యక్షులు, చాన్సలర్ హాజరైనట్లు తెలిపారు. కేఎల్ సాట్ మిషన్ డైరెక్టర్ డా.కె.చ.కావ్య, అపీకాస్ట్ మెంబర్ సెక్రటరీ డా.కె.సరత్ కుమార్ మార్గదర్శకత్వంలో 34 మంది విద్యార్థుల బృందం ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతం చేయడంలో నిరంతరం శ్రమించిందని చెప్పారు. ప్రాజెక్ట్ రూపకల్పన, అభివృద్ధి, ప్రయోగం, రికవరీ వరకు ప్రతిదశలో వారు స్వయంగా పాల్గొన్నాట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

యాదాద్రి(అక్టోబర్ 18)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్: బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై రాష్ట్ర వ్యాప్త బిసి బంద్ లో బాగంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లలో బిసిలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద వైఖరి నిర్వహిస్తున్నాయని,కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేసి రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ పడమటి మమతా నరేందర్ రెడ్డి మాజీ ఎంపిపి నాగరాజు నాయకులు కాసుల కృష్ణ,కెసిరెడ్డి జనార్దన్ రెడ్డి,దేగల



పాండరి,కొమురెల్లి సంజీవరెడ్డి,వంగాల బిక్షపతి,అయిటి పాముల సత్యనారాయణ,యండి అఫ్రోజ్,పలుసం రాజు,ఆకుల వెంకటేశం,మర్రి వెంకటేశం,చెవ్వ వెంకటేశం,కాసుల పెద్దలు,చెగూరి గోపాల్,కాశిమల్ల శేఖర్,నానామల్ల ఉప్పలయ్య,పోలెపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బిసిల బంద్

యాదాద్రి(అక్టోబర్ 18)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42% రిజర్వేషన్లపై రాష్ట్ర వ్యాప్త బంద్ లో బాగంగా మండల కేంద్రంలో కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ,బిసి సంఘం, ఎమ్మార్పీఎస్,బిఎస్పీ,టీడీపీ పార్టీల ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై ధర్నా చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ బిసిలకు 42% రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం లోకసభలో తీర్మానం చేసి చట్ట బద్దత కల్పించి వెంటనే రిజర్వేషన్లు అమలుపర్చి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీలు బడుగు సత్యనారాయణ,నూతి రమేష్ రాజ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల యాద మల్లయ్య నాయకులు బత్తిని సహదేవ్,కంకల కిష్టయ్య,వంగాల అశోక్,బొల్ల శ్రీనివాస్,పలుసం సతీష్,చెరుకు శివయ్య,ఈతాప రాములు,వెల్మినెటి సత్యనారాయణ,చిలుగూరి సత్తిరెడ్డి,కాసుల వెంకన్న,తిరుపతి,బిసి సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి నాయకులు కలుకూరి రామచందర్,రాదారపు మల్లేశం,సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి నాయకులు బోడ సుదర్శన్,ఎలగందుల అంజయ్య,పోలేపాక యాదయ్య బి ఎస్ పి మండల పార్టీ అధ్యక్షుడు సుక్క శ్రీకాంత్ నాయకులు గుండు కృష్ణ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య టిడిపి నాయకులు విశ్వరూప చారి నాయకులు అంజయ్య,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏకో బజార్...



ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి అక్టోబర్18 :ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ఆదిలాబాద్ లో ఎకో బజార్ ను శనివారం ఘనంగా నిర్వహించా రు. మట్టి, కాగితం, జూట్, కాటన్ మొదలుకు వాటితో తయారు అయిన వస్తువులను విద్యార్థులు ప్రదర్శించ డం,వాటిని విక్రయించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ క్లైమేట్ చేంజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె సంగీత మేడం మట్టి దీపాలను వెలిగించి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఎకో క్లబ్ కోఆర్డినేటర్ ఎండి అష్రాఫ్ , సీనియర్ అద్యాపకులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రావణి, డాక్టర్ శ్రీధర, డాక్టర్ మంజుల, డాక్టర్ జోష్న, డాక్టర్ చక్రవర్తి, శ్రీ రాడపు సంతోష్, రమకాంత్ గౌడ్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రమేష్, ఆనంద్, అనిల్, నజీర్, డాక్టర్ఆఫ్రిన్, డాక్టర్ సాలెహ, డాక్టర్ రాధా మేడం మొదలగు వారు పాల్గొనగా, అనంతరం ఆచార్యులు రాడాపు సంతోష్ రీయుబుల్ ప్లాస్టిక్ విధానంలో మొక్కల నర్సరీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందర్నీ ఆకట్టుకున్నది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

అల్వాల్, అక్టోబర్ 18 (ప్రజాదర్బార్): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లును వెంటనే ఆమోదించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ డిమాండ్ చేశారు. శనివారం అల్వాల్ సర్కిల్ పరిధి ఇందిరా గాంధీ చౌరస్తా నుండి మీసేవ కూడలి వరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మదనపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు తెలంగాణ బీసీ బందు పిలుపులో భాగంగా ర్యాలీ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్, భాస్కర్, సూర్య కిరణ్, సంతోష్, శ్రీశైలం యాదవ్, మల్లికార్జున్, అశోక్, కృష్ణ గౌడ్, సర్వేష్ యాదవ్, సంతోష్, శ్రీనివాస్ గౌడ్, శివ, బలవంత్ రెడ్డి, రాజసింహారెడ్డి, రమేష్, విష్ణు, స్వామి, కేబుల్ శేఖర్, మధు, దేవేందర్, నవీన్, వెంకటేష్, ఆనంద్. ఈ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు వీనస్ మేరీ, బబిత, గాయత్రి, శకుంతల నాయుడు, పద్మ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ముగిసిన మద్యం మద్యం టెండర్లు. 59 మద్యం షాపులకు1055 దరఖాస్తులు.




భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి అక్టోబరు 18.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మద్యం శనివారం సాయంత్రం మద్యం టెండర్లు దాఖలు ముగిశాయి. జయశంకర్ ములుగు జిల్లాలకు 59 షాపులు ఉండగా 1055 దరఖాస్తులు వచ్చాయి.

ఒక్కో దరఖాస్తు మూడు లక్షల చొప్పున దరఖాస్తు ఫీజులను చెల్లించారు. గత ఏడాది 59 మద్యం షాపులకు 2161 దరఖాస్తులు వచ్చాయి. గతంతో పోలిస్తే సగం దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఇది ఇలా ఉంటే మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి ప్రభుత్వ ఆదాయానికి గండికోట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గత నెల 26 న మద్యం షాపులకు టెండర్లు ప్రక్రియ ప్రారంభమయ్యాయి. గత ఏడాదిలో 59 షాపులకు 43.22 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. ప్రస్తుతం 1055 దరఖాస్తులు వచ్చాయి. అంతేకాక మద్యం షాపుల టెండర్లు ప్రక్రియ ప్రారంభం నాటి నుండి టెండర్ల కు దరఖాస్తులు రాలేదు. చివరి రెండు రోజులు నే మద్యం వ్యాపారులు సిండికేట్ లుగా మారి దరఖాస్తు చేశారు. శనివారం సాయంత్రం వరకు 59 షాపులకు 1055 దరఖాస్తులు వచ్చాయి. ఇదిలా ఉంటే అత్యధికంగా మల్లంపల్లి జంగాలపల్లి రేగొండ మొగులపల్లి మండలాల్లోని మద్యల షాపులకు దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఈనెల 23న జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌజ్ లో మద్యల షాపులకు ఎక్సైజ్ అధికారులు డ్రా నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఎక్సైజ్ కార్యాలయంలో టెండర్లు సాఫీగా ముగిసినట్లు జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ వి శ్రీనివాస్ తెలిపారు.

# ఆర్థిక చైతన్యం తోనే మహిళలు అభివృద్ధి సీనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వరరావు




మెట్పల్లి టౌన్ అక్టోబర్ 18 (ప్రజా దర్బార్) శనివారం మండల లీగర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మెట్ పల్లి మెప్మా భవనంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు ఆర్థిక విషయాల మీద అవగాహనా పెంచుకోవాలని, ఇన్సూరెన్స్ ఇతర ప్రభుత్వ పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తీసుకున్న రుణాల్ని నిజమైన వ్యాపారానికి వినియోగించు కున్నప్పుడే పేదరికం నుండి బయట పడతామని అన్నారు. అంతకుముందు న్యాయమూర్తులు వన మహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం న్యాయమూర్తులకు మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేసారు. జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఎజిపి అబ్దుల్ హాఫీజ్, కమీషనర్ తోగిటి మోహన్, సీఐ వి. అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, టియంసి సోమిడి శివ, మేనేజర్ వెంకటలక్ష్మి, ఆర్వో మీర్జా అహ్మదుల్లా బేగ్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, బార్ అసోసియేషన్ సభ్యులు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు, ఆర్పీలు పాల్గొన్నారు.

# బేకర్స్ ఫన్ ఆధ్వర్యంలో 'దీవాళీ డిలైట్స్' సంబరాలు




హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా దర్బార్) : దీపావళి సందర్భంగా 'దీవాళీ డిలైట్స్' పేరుతో బేకర్స్ ఫన్ ఆధ్వర్యంలో శనివారం తెల్లాపూర్‌లోని బేకర్స్ ఫన్ ఆధ్వర్యంలో వినూత్నంగా చేసిన సంబరాలకు కొల్లూరు సర్కిల్ ఎస్‌హెచ్ఓ గణేష్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పిల్లలకు టపాసులు పంచిపెట్టినట్లు బేకర్స్ ఫన్ వ్యవస్థాపకులు శేషు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దీపావళిని పిల్లలు, పెద్దలు అంతా సురక్షితంగా చేసుకోవాలని, పండుగ సరదాతోపాటు పిల్లల సంరక్షణ కూడా ముఖ్యమన్న విషయాన్ని పెద్దలు గుర్తుంచుకోవాలని గణేష్ పటేల్ పిలుపునిచ్చారని చెప్పారు. క్రికెట్ మ్యాచ్‌లలో చూపించే తరహాలో ఈ సేఫ్ క్రాకర్స్ ఉంటాయని, ఇవి కేవలం కాంతిని ఇవ్వడం తప్ప ఎలాంటి నష్టం కలిగించవని బేకర్స్ ఫన్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దీపావళి వారాంతం అంతా అంటే శని, ఆది, సోమ వారాల్లో తమ బేకర్స్ ఫన్ ఔట్‌లెట్లలో అన్ని రకాల కేకులు, ఇతర పదార్థాలపై పది శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ప్రకటించారు.

## ఖానాపూర్ లో బీసీల రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం...

ఖానాపూర్, అక్టోబర్ 18 ప్రజాదర్బార్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో శనివారం సీపీఎం, సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, ఎన్టీఆర్ చౌక్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, బీసీలు నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్ కు సీపీఎం, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ సంపూర్ణ మద్దతు ఇవ్వటం జరుగుతుందని, బీజేపీ లో ఉన్న బీసీలందరూ బీజేపీ అవకాశవాద రాజకీయాల ను ఎండగట్టాలని, 42 శాతం రిజర్వేషన్ ల విషయంలో బీజేపీ రెండు నాల్కాలా ధోరణి అవలంబిస్తుందని, రాష్ట్ర%శీ% లో కేంద్రంలో బిల్లు పాస్ కాకుండా గవర్నర్, రాష్ట్రపతి ద్వారా అడ్డుకొని బీసీ లకు నష్టం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నందిరామయ్య, సీపీఎం జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నాగేల్లి నర్సయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, సీపీఎం నాయకులు సుంచుల నారాయణ, శ్రీనివాస్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా నాయకులు జక్కుల రాజన్న, గోరే మియా, వర్మ, ఎర్రన్న, కురుమ రాజన్న, గోనె సత్యనారాయణ, నాగేల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ ల పేరుతో ప్రజలను మభ్యపెట్టుతున్నారు:బీఆర్ఎస్ నాయకులు

ఖానాపూర్, అక్టోబర్ 18 ప్రజాదర్బార్:రాష్ట్రవ్యాప్తంగా బీసీల రిజర్వేషన్ ల కోసం చేపట్టిన బంద్ జయప్రదం అయింది. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో తిరిగి దుకాణాలను మూసివేయించి, తెలంగాణ చౌక్ లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నేటి బీసీ బంద్‌కు మద్దతు తెలపడం నాటకమని, పది నిమిషాలు పార్లమెంటులో కూర్చుని బిల్లు పాస్ చేయించగలిగిన వారు, రోడ్ల మీదకి వచ్చి పగటి వేషాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. వారి అతి తెలివి, ద్వంద్వ వైఖరికి నిదర్శనమని, బిరాహుల్ గాంధీ తో మాట్లాడి పార్లమెంటులో బీసీ బిల్లుపై పోరాడే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని, మోదీతో మాట్లాడి బిల్లు ఆమోదింపజేసుకునే తెలివి బీజేపీకి లేదని విమర్శించారు. చేతుల్లో పరిష్కారం ఉన్నా, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం ఏమిటని ప్రశ్నించారు. రెండు జాతీయ పార్టీలకు ఎనిమిది ఎనిమిది ఎంపీలను గెలిపించిన ప్రజలను పిచ్చివాళ్లుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని, బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించి ఉంటే ఈరోజు బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో పెట్టి ఆమోదింపజేయించేవాళ్లమని అన్నారు. కనీసం పార్లమెంటులో బిల్లు గురించి ప్రశ్నించలేని నాయకులను ఎన్నుకోవటం జరిగిందని, బీజేపీ, కాంగ్రెస్ బంద్‌కు మద్దతంటూ ఎవరిపై పోరాటం చేస్తున్నారోజు అర్థం కావటం లేదని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను అనగ తొక్కాలని కుట్ర చేస్తున్నారని, బీసీల హక్కులను కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉందని చెప్పి కాలయాపన చేయడం సరైంది కాదని అన్నారు. బీసీ రిజర్వేషన్ ల పేరుతో తెలంగాణ ప్రజలను మభ్యపెట్టుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వెంటనే బీసీ బిల్లు ను అమోదింప జేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమం మాజీ జడ్పీటీసీ రాథోడ్ రాము నాయక్, నాయకులు ఖలీల్, రాజాగాంగన్న, రాజు, బూసి నరేందర్, చంద్రహాస్, ప్రదీప్, గజేందర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తిలో బీసీ బంద్ విజయవంతం



తుంగతుర్తి (ప్రజాదర్బార్)తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐకాస పిలుపుమేరకు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గారి ఆదేశానుసారం తుంగ తుర్తి నియోజకవర్గ కేంద్రంలో బీసీ బంద్ విజయవంతం చేయడం జరిగింది. అనంతరం పాఠశాలలు, కళాశాల లు బంద్ చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా 42శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించి ఇచ్చిన మాటను ప్రభుత్వాలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ తునికి సాయిలు మాజీ గ్రంథాలయ చైర్మన్ గోప గాని రమేష్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీను,తడకమల్ల రవికుమార్ పోలేపాక పరమేష్ సోమన్న చంద్రయ్య గోపగాని వెంకన్న ఉప్పుల నాగమల్లు నల్లబెల్లి వెంకటేష్ పెరుమల్ల రమేష్ సాయి కిరణ్ మల్లికార్జున్ బోయిన భాస్కర్ ప్రసన్న లతీఫ్ శివ అశోక్ పాషా సమీర్ గోపి పవన్ బాలకృష్ణ మధు ఉప్పలయ్య పాల్గొన్నారు

# జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలి..

మరిపెడ ప్రజా దర్బార్ అక్టోబర్ 18:-జర్నలిస్టు కుటుంబానికి మిత్రులుచేయూతనం దించడం హర్షించదగ్గ విషయం.చిన్నగూడూరు ఎస్ఐ పిట్ల ప్రవీణ్ కుమార్. మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సమాజ శ్రేయస్సు కోసమే కాకుండా తమ కుటుంబాల సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారుచిన్నగూడూరు మండల కేంద్రంలో జర్నలిస్టులు మధు,గిరి,శ్రీహరి,శేఖర్ ల తల్లి ఇటీవల స్వర్గస్తులవడం తో డోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ కలిసి 9 వేల రూపాయలు,క్వింటా బియ్యాన్ని ఇస్తూ తమ వంతు సహాయాన్ని ఎస్ఐ చేతుల మీదుగా అందించారు. ప్రతి జర్నలిస్టు సోదరభావం తో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు.జర్నలిస్టు కుటుంబానికి తోటి జర్నలిస్టులు సహకరించుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు చలమల్ల కిరణ్,గండి విష్ణు, సృజన్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వవలసిందే ఎమ్మెల్యే గండ్ర.



భూపాలపల్లి ప్రజాదర్బార్ అక్టోబర్ 18. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ శనివారం తెలంగాణ బంద్ నిర్వహించింది. ఈ బంద్‌కు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని హనుమాన్ ఆలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కొరకు సర్వే నిర్వహించి శాసన సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపియడం జరిగింది. బీసీలకు 42 శాతం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇస్తే ప్రజలు కాంగ్రెస్ వైపు ఉంటారని దురుద్దేశంతో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం గవర్నర్ ను మధ్యలో అడ్డు పెట్టుకొని నాటకం చేస్తుందని విమర్శించారు.అందుకే గవర్నర్ గారు అట్టి ఆర్డినెన్సును ఎటు తేల్చకుండా పెండింగులో పెట్టారు అన్నారు.అని దీనికంతటికీ ముఖ్య కారణం కేంద్రలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని విమర్శించారు. మాకు కోర్టుల మీద గౌరవం,నమ్మకం ఉంది.కావునా బీసీ లందరూ ఏకమై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకు రావాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్,సుంకరి రామచంద్రయ్య , పి సి సీ సభ్యులు చల్లూరి మధు , అన్ని సంఘాల నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఐ జిల్లా కేంద్రంలో బిసి బంధు విజయవంతం.జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా బీసీ బందు శనివారం విజయవంతం అయింది. బంద్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బస్ డిపో వద్ద బస్సులు బయటకు వెళ్లకుండా అఖిలపక్షం జేఏసీ ధర్నా నిర్వహించారు. మెయిన్ రోడ్డు వెంట ఉన్న వ్యాపార వాణిజ్య సంస్థలు పూర్తిగా మూసివేశారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు.

# వీధి దీపాల నిర్వహణ సక్రమం గా జరగాలి : : నగర మేయర్



వరంగల్ ప్రజాదర్బార్ అక్టోబర్ 18: నగరం లో వీధి దీపాల నిర్వహణ సక్రమం గా జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో ఇంజనీరింగ్ సంబంధిత అంశాల పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో మేయర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ దీపావళి పర్వదినం సందర్భం గా నగర వాసులకు నీటి సరఫరా లో ఆటంకాలు లేకుండా క్షేత్ర స్థాయిలో లోపాలను అరికట్టి నీరు సక్రమం గా సరఫరా అయ్యేలా చూడాలని అవసరం మేరకు నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా చేయాలని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టబడి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల తో పాటు ఇతర అభివృద్ధి పనుల పురోగతితో పాటు వీధి దీపాల నిర్వహణ సక్రమం గా నిర్వహించాలని విద్యుత్ స్థంబాల షిఫ్టింగ్ జరగాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులను ఆదేశించారు. దీపావళి సందర్భం గా ఉర్సు రంగ లీలా మైదానం లో బల్దియా తరపున విస్తృత ఏర్పాట్లు చేయాలని మైదాన ఆవరణ లో లైటింగ్ తో పాటు భక్తుల సౌకర్యార్థం త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ ఈ ఈ లు రవికుమార్ మహేందర్ సంతోష్ బాబు మాధవి లత డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి



యాదాద్రి(బీబీనగర్) అక్టోబర్ 18 (ప్రజాదర్బార్) బీసీ కుల గణన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ బీసీ బందు నిర్వహించడం జరిగింది. ఈ బందులో భాగంగా బీబీనగర్ మండల కేంద్రంలోని పోచంపల్లి రోడ్డు చౌరస్తాలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, బీసీ కులాల మండల అధ్యక్షులు సుర్వి జంగయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో బీసీ సంఘాల నాయకుల తో కలిసి రాస్తారోకో తో పాటు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో చట్టబద్ధతలేని 42 శాతం బీసీ రిజర్వేషన్ చెల్లదని తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసగిస్తూ, తప్పుదోవ పట్టిస్తూ బీసీల ఓట్లను దండుకోవడానికి ఎలక్షన్ నోటిఫికేషన్ వేసి బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మని దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్, బిజెపి పార్టీ నాయకుడు గూడూరు నరోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, ఎండి అక్బర్, దండెం ప్రభాకర్, మన్నే బాలరాజ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, పందాల రమేష్, తాళ్ల శ్రీనివాస్, కాసుల సత్యనారాయణ గౌడ్, మంగ అశోక్, మంగ లింగేష్, బెండే ప్రవీణ్, రొడ్డ శ్రీనివాస్, ఎండి మోయిన్, తంతరపల్లి ప్రదీప్, రాళ్ల బండి వెంకటేష్, నెల్లుట్ల సుధాకర్, మహేష్, సోమ ముత్యాలు, సన్నీ బోయిన ప్రసాద్, లోకదాసు ఉ ప్పలయ్య, యువజన నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, ఉప్పలంచి శ్రీకాంత్, పంజాల సదానంద, వేణు, కాసుల సాయి, సంతోష్, బసవరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచాల రవికుమార్, గోరుకంటి బాలచందర్, దేవరకొండ శ్రీనివాస్, మంచాల నరహరి, కొంతం లింగయ్య గౌడ్, తలబోయిన గణేష్ యాదవ్, నాగరాజు, సోము రమేష్ కురుమ, వంగరి పరంకుశం, దొంత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంజాల బాలరాజు గౌడ్, కాటం, రామారావు, సత్యనారాయణ, ఎండి హుస్సేన్, రామకృష్ణ, ఉస్మాన్, బిజెపి పార్టీ నాయకులు ప్రభాకర్, కాసుల శ్రీకాంత్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, కదం పాండు, కనగాని వంశి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన బీసి బంద్...

## - ఉప్పల్ డిపో వద్ద బంద్ లో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్





మేడిపల్లి,అక్టోబర్18(ప్రజాదర్బార్) : బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం తలపెట్టిన బంద్ విజయవంతమైంది.బోడుప్పల్, పీర్జాది గూడ జంట మున్సిపల్ కార్పొరేషన్ల బీసి సంఘాలు, నాయకులు ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆదేశాలతో ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసి కులగణన చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టి పాస్ చేపించిన ఘనత మా కాంగ్రెస్ దని,అసెంబ్లీలో పాస్ అయిన బిల్ ను గవర్నర్ దగ్గరకు పంపితే ఆమోదింప చేయకుండా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంఅడ్డుకుంటుందని మండిపడ్డారు.బీఆర్ఎస్, బీజేపిలకు బీసీలపై కపట ప్రేమ చూపుతూ దొంగనాటకాలు ఆడుతున్నారని వారికి స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వెనకబడిన తరగతుల కోసం పనిచేస్తుందని దాని ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మా రెడ్డి,పీర్జాదిగూడ కార్పొరేషన్ మాజి డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్,రసాల వెంకటేష్ యాదవ్, కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మ రెడ్డి, బింగి జంగయ్య యాదవ్,చీరాల నరసింహ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులకండ్ల జంగారెడ్డి,దానగళ్ల యాదగిరి,వేముల కేశవనాదం గౌడ్,జెన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన బీసీ బంద్ ...



మునిపల్లి,అక్టోబర్18, ( ప్రజాదర్భార్ ) బీసీలకు 42శాతం అమలుకోసం శనివారం నాడు ఆయా పార్టీలకు చెందిన బీసీ నేతలంతా నిర్వహించి న బంద్ ప్రశాంతంగా ముగియడంతో పాటు సక్సెస్ అయ్యింది. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్ అధ్యక్షతన మండల పరిధిలోని బుదేరా చౌరస్తాలో ముంబాయి జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల చేతి వృత్తి దారుల జిల్లా నాయకుడు రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు కుతుబుద్దిన్, బండారి పాండు, పెద్ద గోపులారం బాగన్న, సుల్తాన్ గొర్రె గట్టు విఠల్, రాజేం దర్, ఆంజనేయులు, బుదేరా చిన్న, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండ లో బంధు ప్రశాంతం

వెల్దండ: అక్టోబర్ 18 (ప్రజాదర్బార్) తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా, హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా చేపట్టిన బందు శనివారం ప్రశాంతంగా ముగిసింది.బీసీ సంఘా లు,కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలు బందుకు పూర్తి మద్దతు తెలిపాయి.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు మాట్లాడారు... జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.పార్టీలకు అతీతంగా అందరూ ఒకటై రిజర్వేషన్లు సాధించుకోవాలని పిలుపు నిచ్చారు.బీసీ సంఘాల,వివిధ పార్టీల నాయ కులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మరిపెడలో ప్రశాంతంగా కొనసాగిన బీసీ బంద్

### - బైక్ ర్యాలీ తీసిన బిఆర్ఎస్ నాయకులు - అన్ని పార్టీల మద్దతుతో బీసీ బంద్ కొనసాగింది



మరిపెడ ప్రజా దర్బార్ అక్టోబర్18:-తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ జేఏసీ నేడు రాష్ట్ర బందుకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జారీ చేసిన జీవో పై హైకోర్టు స్టే విధించడానికి నిరసిస్తూ బిసి జేఏసీ ఈ కార్యక్రమాన్ని బలంగా చేపట్టింది రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్ట సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతుంది ఈ బీసీ సంఘాల బందుకు పిలుపులో భాగంగా మరిపెడ లో శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద బీఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి జేఏసీ నాయకులు కలిసి ఖమ్మం వరంగల్ రహదారిపై వెహికల్స్ బయటికి వెళ్లకుండా బైఠాయించి రెండు గంటల వరకు నిరసన వ్యక్తం చేశారు బీసీ బందు మద్దతుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సంఘీభావం తెలిపారు. ఈ బంధు కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండం దశరథ మహబూబాబాద్ జిల్లా బీసీ జేఏసీ అధ్యక్షులు గుండగాని వేణు, మరిపెడ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, కాంగ్రెస్ జిల్లా బీసీ నాయకులు అంబరీష్య, మాజీ సర్పంచ్ రాంలాల్, ఇండియన్ యూత్ కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ సోషల్ మీడియా అక్కినపల్లి వెంకట్ సాయి సిపిఐ జిల్లా సభ్యులు ఎండి . అబ్దుల్ రషీద్, టౌన్ కార్యదర్శి యాకన్న, బిఆర్ఎస్ నాయకులు బైకులతో ర్యాలీ తీస్తూ ప్రతి షాపు బంద్ చేస్తూ ధర్నాలో పాల్గొన్న రాంపల్లి రవి దిగజార్ల ముఖేష్ అజ్మీర రెడ్డి రేఖ వెంకటేశ్వర్లు హరి నాయక్ కొమ్ము నరేష్ యాదవ్ భద్రయ్య సందీప్ సిపిఎం జిల్లా నాయకులు అల్వాల వీరయ్య, మండల నాయకులు రాజన్న, సిపిఐఎంల్ నాయకులు ఎడ్ల మల్లయ్య బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కుల్కచర్లలో ప్రశాంతంగా బీసీ బంద్

కుల్కచర్ల,అక్టోబర్ 18(పరిగి ప్రజాదర్బార్)బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండలంలో అఖిలపక్షం, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాల్సిందే అని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, బీజేపీ,బీఆర్ఎస్తో పాటు బీసీ సంఘాలు అన్ని రాజకీయ పార్టీలు బంద్కు పిలుపునిచ్చాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ముగిసింది. బీసీ రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, విద్యా రంగంలో రాయితీలు వంటి డిమాండ్లతో బీసీ సంఘాలు బంద్కు పిలుపునిచ్చాయి. మండల కేంద్రం సహా పరిసర గ్రామాల్లో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశాయి.

## కౌలు రైతుల నమోదును పకడ్బందీగా చేపట్టాలి..జిల్లా కలెక్టర్ రాజర్షి షా..




ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి అక్టోబర్ 18: జిల్లాలో పత్తి కొనుగోలు, కౌలు రైతుల నమోదును పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తి కొనుగోళ్లు, కౌలు రైతుల నమోదు, క్రాప్ బుకింగ్, పంట నష్టం అంచనాలపై మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు ప్రతి మండల స్థాయిలో సమన్వయం పెంచాలని సూచించారు. కపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేసి, రైతుల సౌకర్యం కోసం అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని ఆదేశించారు. కౌలు రైతుల నమోదులో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా పర్యవేక్షణను బలోపేతం చేయాలని, అర్హులైన ప్రతి రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో తూకం, రవాణా, చెల్లింపు వంటి ప్రక్రియలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మార్కెట్ యార్డ్ స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవలి కురిసిన వర్షాల కారణంగా పంట నష్టాలు సంభవించిన ప్రాంతాల్లో అంచనాలు నమోదు చేసి, రైతులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఏడి మార్కెటింగ్ గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ విజయవంతం



తాండూర్ అక్టోబర్ 18 (ప్రజా దర్బార్)బీసీ రిజర్వేషన్ల సాధనకు తాండూర్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బంద్ విజయవంతం అయింది. ఉదయం నుంచే పట్టణంలోని వ్యాపారవేత్తలు, విద్యాసంస్థలు, ఆటో యూనియన్లు, ట్రేడ్ యూనియన్లు, మార్కెట్ అసోసియేషన్ లు బంద్ కు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపాయి. ఉదయం అంబేద్కర్ చౌక్ నుండి ప్రారంభమైన బీసీ ఐక్యత బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా శోభాయాత్రగా సాగి ప్రజల్లో విస్తృత చైతన్యం కలిగించింది. "బీసీ రిజర్వేషన్లు మా హక్కు %–% వెనక్కి తగ్గం", "సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ముందుకు" అంటూ నినాదాలతో తాండూర్ మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కుల సంఘ నాయకులు, మహిళా ప్రతినిధులు, విద్యార్థి నాయకులు, యువజన సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొని ఐక్యతను ప్రదర్శించారు.

## హస్తినాపురంలో నేతల చిత్రపటాల దగ్ధం...



ఎల్బీనగర్ అక్టోబర్ 18( ప్రజా దర్బార్ ) బీసీ జేఏసీ బందులో భాగంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర నాయకుడు కోట్ల వాసుదేవ్ ఆధ్వర్యంలో ఎల్.బి నగర్ నియోజకవర్గం హస్తినాపురం క్రాస్ రోడ్ లో ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి నాయకులు రామచంద్రరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి జాన రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బొంగు వెంకటేష్, బీమగోని మహేష్ ,అంజన్ కుమార్,నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం

చంద్రుగొండ అక్టోబర్ 18 (ప్రజా దర్బార్ చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామంలోని ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు మృతి చెందాడు మృతి చెందిన కుటుంబానికి అదే గ్రామానికి చెందిన యువకులు అందరూ కలిసి కుటుంబానికి చేయూతని అందించండి అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి విరాళాలు సేకరించికుటుంబానికి ఆర్థిక సహాయాన్ని రూ 45000/–అందజేశారు యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు

# నిస్వార్థ సేవకు నీరాజనం ఆర్ ఆర్ ఆర్ రవీందర్ రెడ్డి రాజకీయ ప్రవేశంపై నవాబుపేటలో తీవ్ర చర్చ

### -ప్రజా ప్రతినిధిగా రావాలని మండల ప్రజల విజ్ఞప్తి











ప్రజా ధర్బార్ నవాబుపేట్, (అక్టోబర్ 18)న్యూస్ : నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ, తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థుల ఇబ్బందులను తీర్చిన సామాజిక కార్యకర్త రవీందర్ రెడ్డి (ఆర్ఆర్ఆర్) సేవ ఇప్పుడు నవాబ్పట మండలంలో హాట్ టాపిక్ గా మారింది. ఎలాంటి రాజకీయ పదవి లేకుండానే ఆయన చేస్తున్న అసాధారణ సేవలు స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాడు ఈ నేపథ్యంలో ఆయన రాజకీయాల్లోకి ప్రజలు ప్రజా ప్రతినిధులు ఎన్నికైతే మండల దశ మారుతుందని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు ఆయన రాజకీయాల్లోకి రావాలని, ప్రజా ప్రతినిధిగా ఎన్నికైతే మండల దశ మారుతుందని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. అవస్థలో ఉన్న విద్యార్థులకు ఊరట, ప్రాణాపాయం నుంచి రక్షణ శుక్రవారం నాడు, నవాబ్పేటలోని తెలంగాణ మోడల్ స్కూల్ %% జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో గడ్డి, చెత్తాచెదారం అధికంగా పేరుకుపోయాయి. ముఖ్యంగా, ఆ పరిసరాలలో పాములు మరియు ఇతర విషపదార్థాలు చేరే అవకాశం ఉండటంతో విద్యార్థులు ప్రమాదకరమైన పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన రవీందర్ రెడ్డి, తక్షణమే స్పందించి, తన బృందంతో కలిసి శుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు. చెత్తాచెదారాన్ని తొలగించి, పరిసరాలను శుభ్రం చేయడం ద్వారా ఆయన విద్యార్థులకు, పాఠశాలకు గొప్ప ఊరట, ముఖ్యంగా భద్రత కల్పించారు. ఆయన చేసిన ఈ నిస్వార్థ సేవకు విద్యార్థులు మరియు మోడల్ స్కూల్ మేనేజ్మెంట్ ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, ఇలాంటి మంచి పనులు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఎలాంటి పదవి లేకున్నా, ప్రజల కష్టాలను గుర్తించి, వాటిని తీర్చేందుకు స్వయంగా రంగంలోకి దిగుతున్న రవీందర్ రెడ్డి సేవలు మండల ప్రజలను కదిలించాయి. ఆయన సేవలో స్ఫూర్తిని నింపుతున్న 'ఆర్ఆర్ఆర్'పై స్థానికుల్లో అమితమైన అభిమానం పెరిగింది. స్థానిక ప్రజలు తమ అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేస్తూ, "ఒక రాజకీయ పదవి లేదా అధికార అండ లేకుండానే ప్రజల కష్టాలను గుర్తించి, ఇంత మంచి సేవా కార్యక్రమాలు చేస్తుంటే, ఇక రాజకీయ పదవిలో ఉంటే ఇంకెంత మంచి చేస్తారో ఊహించవచ్చు" అని అన్నారు. "రవీందర్ రెడ్డి లాంటి నిస్వార్థ నాయకులు రాజకీయాల్లోకి రావాలి. ప్రజా ప్రతినిధిగా ఎన్నికైతే, మండలంలోని మౌలిక వసతులు, పేద ప్రజల సమస్యలు మరింత వేగంగా పరిష్కారమవుతాయి. రాజకీయాల్లోకి వచ్చి, ప్రజా ప్రతినిధిగా ఉండి, మరింత మెరుగైన సేవా కార్యక్రమాలు చేయాలని నవాబ్పేట్ మండల ప్రజలమంతా ఆకాంక్షిస్తున్నాము" అని వారు విజ్ఞప్తి చేశారుసామాజిక సేవకుడిగా ఆదర్శంగా నిలిచి, ప్రజల మనసులను గెలుచుకున్న రవీందర్ రెడ్డి, ప్రజల కోరిక మేరకు భవిష్యత్తులో రాజకీయాల్లోకి అడుగుపెడతారా. లేదా అనే చర్చ ప్రస్తుతం నవాబ్పేట రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.

# టపాసుల విక్రదారులకు లైసెన్స్ తప్పనిసరి పొందాలి

### - జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి అక్టోబరు 18. దీపావళి పండుగ నేపథ్యంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, టపాసుల విక్రయదారుల షాపులను పర్యవేక్షించారు. ప్రజలకు, విక్రయదారులకు ముఖ్య సూచనలు చేశారు. టపాసులు విక్రయించాలనుకునేవారు 2008 ప్రకారమే సరైన లైసెన్స్ పొందడం తప్పనిసరి. లైసెన్స్ లేకుండా విక్రయించవద్దుబీ లైసెన్స్ లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. టపాసుల షాపులు జనం రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, ట్రాఫిక్ బిజీ ఏరియా, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల పక్కల్లో, పెట్రోల్ బంకుల సమీపంలో ఏర్పాటుచేయకూడదు. సురక్షిత, అనుమతించబడిన ప్రాంతాల్లోనే షాపులు ఏర్పాటు చేయాలి. తహసిల్దార్, ఫైర్ సర్వీస్, పోలీస్ శాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు షాపులు నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. లైసెన్స్ గడువు ముగిసిందైతే వెంటనే రీన్యువల్ తీసుకుని ఆ తర్వాతే విక్రయాలు కొనసాగించాలని సూచించారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా టపాసులు విక్రయించినట్లు నిరూపితమైన సందర్భాల్లో కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లా ప్రజలకు ఎస్పీ సూచన."పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి. భద్రతా నియమాలు పాటించి, ఈ దీపావళిని ఆనందంగా, ప్రమాద రహితంగా జరుపుకుందాం

## ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి జన్మదిన వేడుకలు

ప్రజా దర్బార్, కరీంనగర్ :కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కుందారపు మహేశ్వర్ జన్మదిన వేడుకలు శనివారం కరీంనగర్ ఆర్డీవో కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ నేతృత్వంలో నిర్వహించగా, వివిధ శాఖల ఉద్యోగులు, నాయకులు పాల్గొని ఆర్డీవో మహేశ్వర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప "మహేశ్వర్ గారు పరిపాలనలో నిబద్ధత, నిజాయితీకి ప్రతీక. ఆయన నాయకత్వం ఉద్యోగులకు ప్రేరణగా నిలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారంలో అనునిత్యం శ్రమిస్తూ, ఉద్యోగ సంఘాలకు వెన్నుముకగా నిలుస్తున్న ఆ అధికారి నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాం" అని అన్నారు.జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ మాట్లాడుతూ ప"ఆర్డీవో గారి సహకారం, మార్గదర్శనం వల్ల కార్యాలయ వాతావరణం సానుకూలంగా మారింది. ఉద్యోగుల ఉత్సాహం మరింత పెరిగింది" అని పేర్కొన్నారు. తదుపరి ఆర్డీవో కే. మహేశ్వర్ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, "ఉద్యోగులు ప్రజాసేవలో అంకితభావంతో కొనసాగాలని" ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో, టీజీవో నాయకులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సరస్వతి, సబిత, నరేందర్, సుధాకర్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, టీజీవో జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, ఇరుమల్ల శారద, బారి శ్రీనివాస్, రాజేశ్వరరావు, జగన్ గౌడ్, గిరిధర్ రావు, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో న్యాల్ కల్ బంద్



జహీరాబాద్ అక్టోబర్ 18 (ప్రజాదర్బార్) మండల కేంద్రంమైన న్యాల్కల్ లోశనివారం నాడు స్థానిక బస్టాండ్ ముందు బీసీ సంక్షేమ సంఘం న్యాల్ కల్ మండల అధ్యక్షులు భోజగొండ శివరాజ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. విద్య సంస్థలు దుకాణాలు ఇతర వ్యాపారాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు ఈ సందర్బంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన 42 % శాతం బీసీ రిజర్వేషన్ హామీని నిలబెట్టుకోవాలని, ఇచ్చిన హామీని అమలు చేసి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి రాష్ట్ర ప్రజానీకానికి మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయక పోవడం కారణంగానే బీసీల బంద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బంద్ లో భాగంగా శాంతి యుతంగా చేపట్టమని తెలిపారు ఈ రాష్ట్ర ప్రభుత్వనికి చిత్త శుద్ధి ఉంటే మీరు ఇచ్చిన బీసీ లకు కామారెడ్డి డిక్లరేషన్ నాలుబై శాతం ఇస్తాను అన్న మాయమాటలు చెప్పి ప్రభుత్వన్ని ఏర్పాటు చేసుకొని ఈ రోజు బీసీలకు ముంచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మల్గి సర్పంచ్ బీసీ సంఘం విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జట్గొండ మారుతీ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాజ్ మిర్జాపూర్ మాజీ సర్పంచ్ బీరప్ప చల్కి అశోక్ బీజేపీ మాజీ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ బీజేపీ మండలం అధ్యక్షులు మల్లేష్ బీజేవైఎం మండలం అధ్యక్షులు విష్ణు పాటిల్ మండలం ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సతీష్ కులకర్ణి మైనారిటీ సభ్యులు అసిఫ్ నర్సప్ప లావేష్ పాటిల్ రాజు యాదవ్ పాండు తదితరులు ఉన్నారు.

# ఈవీఎం గోదామును సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్...




ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి అక్టోబర్18:జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (%జుఎవీ%) గోదాంను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం సందర్శించి పరిశీలించారు. ప్రతి నెలా నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ గోదాంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ వ్యవస్థ, అగ్నిమాపక పరికరాల లభ్యత, విద్యుత్ వ్యవస్థ, యంత్రాల నిల్వ విధానం తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, %జుఎవీ%లు అత్యంత భద్రతతో సంరక్షించబడాలని, గోదాం పరిసర ప్రాంతంలో అనధికారిక ప్రవేశం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యంత్రాల రికార్డులు సక్రమంగా నిర్వహిస్తూ, అవసరమైనప్పుడు సులభంగా గుర్తించగలిగే విధంగా వర్గీకరణ చేయాలని సూచించారు. అదేవిధంగా గోదాం వద్ద అగ్నిమాపక పరికరాలు సమయానికి పనిచేస్తున్నాయా, భద్రతా సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారా అనే విషయాలను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు పంచాపూల, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్ తో పాటు ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ సాధనకు పార్టీలకు అతీతంగా పోరాడాలి... ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూర్ అక్టోబర్ 18( ప్రజా దర్బార్ ) బీసీ రిజర్వేషన్ సాధనకు పార్టీలకతీతంగా పోరాడాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. తాండూరు పట్టణంలో నిర్వహించిన బీసీ బంద్ లో పాల్గొని, సంపూర్ణ మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎన్నికల వరకే రాజకీయలు, జనాభా పరంగా రిజర్వేషన్స్ ఇవ్వాలనే బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. రాజకీయంగా, విద్యపరంగా, ఉద్యోగపరంగా రిజర్వేషన్స్ కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్స్ సాధనకై మాటలు చెప్పడం కాదు, ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా కులగణన చేసి చూపించి తెలంగాణ రాష్టాన్ని దేశానికే ఆదర్శంగా చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని మనమందరం గ్రహించాలని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన నినాదం ఎవరి వాట వారికీ అనేది ఓ వరమని అందరూ కలిసి రండి, బీసీ రిజర్వేషన్ల కోసం న్యాయపరం గా పోరాటం చేద్దామని చెప్పారు. ఎవరి స్వార్ధ ప్రయోజనం కోసం వారు ఆలోచించడం కాదు, బీసీ రిజర్వే షన్స్ కోసం నాయకులంతా పార్టీలకు అతీతంగా కృషి చేయాలని చూపించారు. జనభాలో సగభాగం ఉన్న బీసీలకు న్యాయం జరగాలంటే రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కేంద్రంలో ఉన్న బిజేపి పార్టీపై మనందరం ఒత్తిడి తేవాలని ఇప్పటికే ప్రకటించిన స్థానిక సంస్థల రిజర్వేషన్లో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పరదర్శకంగా జరిగిందని అన్నారు. రిజర్వేషన్ల సాధనలో కాంగ్రెస్ పార్టీ అదేశాలతో తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బంద్ లో పాల్గొని సంఘీభావం తెలిపారని అన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



చౌటుప్పల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో తాళ్ల సింగారం, మందోల్ల గూడెం ఎస్ లింగోటం, నేలపట్ల లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కలసి ప్రారంభించారు. సంఘ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరచుకొని రాళ్లు మట్టి లేకుండా చూసుకోవాలని తేమశాతం17 లోపు వచ్చేటట్టు తమ ధాన్యాన్ని ఎండబెట్టుకోవాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2389 రూ, బి గ్రేడ్ ధాన్యానికి రూ 2369 మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ ముత్యాల నాగరాజు, అసిస్టెంట్ రిజిస్టర్ కే సురేష్, వైస్ చైర్మన్ ఏ ఇంద్రసేనారెడ్డి, సంఘ డైరెక్టర్లు బోరం నర్సిరెడ్డి, దుర్గ కృష్ణ, జన్మభూమి అంజయ్య గౌడ్, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, ఏఎంసీ డైరెక్టర్లు సంజీవరెడ్డి, చంద్రకళ, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,నాయకులు బి కృష్ణారెడ్డి, సిహెచ్ వెంకటేశం, గీర్కాటి నిరంజన్ గౌడ్,బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, ఎస్ రామ్ రెడ్డి, పి మల్లేశం, బి ఆనంద్ గౌడ్, లింగస్వామి, వై రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్- రష్యా మధ్య చిచ్చు పెట్టిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ కు చెందిన తన కౌంటర్ పార్ట్ వోలోదిమిర్ జెలెన్‌స్కీతో వైట్‌హౌస్‌లో భేటీ అయ్యారు. లంచ్ మీటింగ్ ఇది. రష్యా- ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న యుద్ధం నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటైంది. సుమారు రెండున్నర గంటలపాటు కొనసాగింది. యుద్ధాన్ని నిలిపివేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి ఇందులో ప్రస్తావనకు వచ్చాయి. ఉక్రెయిన్ యుద్ధ భవిష్యత్తుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రష్యాపై యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేయడానికి అవసరమైన సహాయక చర్యలను జెలెన్‌స్కీ ఆశించినప్పటికీ.. దానికి డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదు. ఆయుధాలను మరింత బలోపేతం చేయడానికి లాంగ్ రేంజ్ తొమాహాక్ క్షిపణులను పొందాలని ప్రతిపాదించగా.. దీన్ని ట్రంప్ తిరస్కరించారు. ఇది ఇబ్బందికరంగా ఉందని తేల్చి చెప్పారు. ఇరుపక్షాలు యుద్ధాన్ని నిలిపివేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# బీసీ బంద్ సక్సెస్: కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఢిల్లీ వెన్నులో వణుకు పుట్టించాలి

ప్రజా దర్బార్ కందుకూర్ అక్టోబర్.. 18 రంగారెడ్డి జిల్లా కందుకూర్ మహేశ్వరం నియోజకవర్గంలోని.. తుక్కుగూడ మహనీయులకు లక్ష్మారెడ్డి నివాళి. అర్పించిన.తదుపరి తుక్కుగూడచౌరస్తాలో రాస్తారోకో కార్యక్రమాలు అన్ని కుల సంఘాలతో పార్టీల నాయకులతో తుక్కుగూడ చౌరస్తా లో ధర్నాకు శ్రీకారం చుట్టారు తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన బీసీ సంఘాల. నాయకులు. ర్యాలీలో పాల్గొని ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు సక్సెస్ అయ్యాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ చౌరస్తాలో చాకలి ఐలమ్మ సహా మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారు బీసీలకు రాజ్యాధికారం కల్పించేందుకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే... కేంద్ర బీజేపీ నాయకత్వం కుట్రలు చేస్తూ అడ్డుకుంటుందని ఆరోపించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పాత్ర అనన్య సాధ్యమైనదని కిచ్చెన్నగారు గుర్తు చేశారు. అదే తరహాలో బీసీ రిజర్వేషన్లు సాధించేందుకు సకల జనులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధికి, బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఇక్కడ ఓ మాట- ఢిల్లీలో ఓ మాట మాట్లాడుతూ... కుట్రలకు పాల్పడుతున్నారని లక్ష్మారెడ్డి ఆరోపించారు. అంబేద్కర్ గారు, జ్యోతిరావు పూలే గారు, చాకలి ఐలమ్మ గారు, కొండా లక్ష్మణ్ బాపూజీ గారు స్ఫూర్తితో రాజ్యాంగ బద్దంగా బీసీలకు రాజ్యాధికారం కల్పిస్తామని కాంగ్రెస్ నేత కేఎల్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, బీసీ సంఘాలు, మహిళా నాయకురాళ్లు సహా స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని బిసి 42 శాతం రిజర్వేషన్ వచ్చేవరకు అన్ని రంగాల కుల సంఘాలు బీసీ బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి అని లక్ష్మారెడ్డి అన్నారు



## ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



యాదాద్రి(అక్టోబర్ 18)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్: మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన పరకాల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులకు ఏజెఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెల్మినెటి జంగారెడ్డి సహకారంతో అందజేసిన 5,000/-ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నానామాల ఉప్పలయ్య,చెవ్వ వెంకటేశం,గుండు శేఖర్,పాపయ్య, కుమార్,వెంకటేశం,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బంద్‌కు సంపూర్ణ మద్దతు

ప్రజా దర్బార్ న్యూస్ అక్టోబర్ 18 రాయికోడ్ మండలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ఆధ్వర్యంలో బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం తలపెట్టిన బీసీ రిజర్వేషన్ బంద్ కు (అక్టోబర్ 18న) బిఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, అదేవిధంగా అన్ని వర్గాల ప్రజానీకం విద్యా, వ్యాపార సంస్థలు అన్ని కూడా బంద్ కు మద్దతు కలపాలని రాయికోడ్ బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ తెలిపారుఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశాలు దక్కాలన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో రాజకీయ, సామాజిక అంశాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగే పరిస్థితులు నెలకొంటాయని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బిజెపిలు దోబూచులాడుతు న్నాయని ఆరోపించారు రాజ్యాంగబద్ధంగా అమలు చేయాల్సిందేనని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ ప్రధాన కార్యదర్శి కొల్లూరు శంకర్ వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం మాజీ కో ఆప్షన్ నెంబర్ ఆబేద్ మియా మాజీ సర్పంచ్ లు కిష్టారెడ్డి నాగార్జున సీనియర్ నాయకులు రాజు గ్రామ అధ్యక్షులు మల్లేశం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో తనిఖీలు



మునుగోడు అక్టోబర్ 18 (ప్రజా దర్బార్) మునుగోడు మండలంలోని మల్లికార్జున పార్ బాయిల్డ్ రైస్ మిల్లును శనివారం పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ ట్రాన్స్ పోర్టు మాచన రఘునందన్ తనిఖీ చేశారు. ఐకెపి సెంటర్ల నుంచి లారీలలో వచ్చిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. మిల్లులోని ధాన్యం నిల్వల వివరాలను యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

## రైతు పొలంలో భారీ కొండచిలువ..!

హుస్నాబాద్ అక్టోబర్ 18 ప్రజాదర్బార్హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం వీర్లగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో గల గుగులోతు భాష నాయక్ పొలంలో భారీ కొండచిలువ కనబడింది రైతు పొలానికి ఎరువులు చల్లుతున్న సందర్భంలో కొండచిలువ పొలంలో కనిపించిన తర్వాత స్థానిక రైతులకు తెలియజేశాడు దాదాపుగా 8 అడుగుల పొడవుతో 35 కిలోల వరకు ఉన్నటువంటి భారీ కొండచిలు వను స్థానికుల సాయంతో హతమార్చారు



# సాంఘీక బహిష్కరణ చేసిన విడిసి సభ్యులపై కేసు నమోదు...

లోకేశ్వరం అక్టోబర్ 18 (ప్రజా దర్బార్):రోజురోజుకు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ పల్లెల్లో మాత్రం వీడీసీల పేరుతో అరాచకాలు కొనసాగుతూనే ఉన్నాయి. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఒక కుటుంబాన్ని సాంఘిక బహిష్కరణ చేయటంతో మానసిక వేదనకు గురై తల్లి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన లోకేశ్వరం మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. బాధిత కుటుంబ సభ్యులు,స్థానిక ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బామ్ని (కే) గ్రామానికి చెందిన నాడిషెర%శీ% మైసన్న అనే వ్యక్తి గ్రామ శివారులోని ఎర్రకుంట చెరువు దగ్గర 2 ఎకరాల శిఖం భూమిని గత కొన్ని సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ పంట పండించుకుంటున్నాడు. అయితే కొన్ని రోజుల క్రితం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మైసన్న ను పిలిపించి ఇకనుంచి అట్టి భూమిలో పంట సాగు చేయవద్దని గ్రామస్తులు పశువులు మేపుకోవడానికి వదిలేయాలని హెచ్చరించారు. అయినా కూడా మైసన్న వినకుండా వరి పంట సాగు చేయడంతో ఆగ్రహానికి గురైన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మైసన్న సాగుచేసిన వరి పంటను పశువులు మేపి నాశనం చేయడంతో విడిసి సభ్యులకు మైసన్నకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో వీడీసీ సభ్యులు మైసన్నతో పాటు అతని కుటుంబ సభ్యులను సామాజిక బహిష్కరణ చేస్తున్నట్టు గ్రామంలోని ఆయా కుల సంఘాలలో తీర్మానం చేశారు. మైసన్న కుటుంబ సభ్యులకు ఎవరైనా మాట్లాడినా, ఎటువంటి సహాయం చేసినా 30,000 జరిమానా విధించడం జరుగుతుందని కుల సంఘాలలో తీర్మానించుకున్నారు. దీంతో మనోవేదనకు గురైన మైసన్న తల్లి ఆత్మహత్యాయత్నానికి కూడా పాల్పడినట్టు మైసన్న కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. ఇట్టి విషయమై మైసన్న లోకేశ్వరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో 15 మంది విడిసి సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అశోక్ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా సహించేది లేదని గ్రామాల్లో వీడీసీల పేరుతో జరిమానాలు విధించడం, కుటుంబాలను సాంఘీక బహిష్కరణ చేస్తూ మనోవేదనకు గురి చేయడం వంటి చర్యలకు పాల్పడితే అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై అశోక్ హెచ్చరించారు.



# బీసీ బంద్ విజయవంతం... బంద్ లో అన్ని వర్గాల బీసీలు..

## - బీసీ బంద్ సంఘీభావం తెలిపిన ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాలు..

### - బందులో పాల్గొన్న ఆయా పార్టీల బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ నాయకులు..



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(ప్రజాదర్బార్)రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా తాండూర్ , కొడంగల్ , పరిగి నియోజకవర్గాలతో పాటు మండల కేంద్రాలలో బీసీ బందు సంపూర్ణంగా విజయవంతం అయింది. ఈ నేపథ్యంలో వికారాబాద్ బందు కార్యక్రమానికి గత వారం రోజుల నుండి నాయకత్వం వహించిన మాజీ గ్రంథాలయ చైర్మన్ గుడిసె లక్ష్మణ్, వికారాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే యాదగిరి యాదవ్ చొరవ తీసుకొని అన్ని పార్టీల నాయకులతోపాటు అన్ని వర్గాల, సంఘాల వ్యక్తులతో మాట్లాడుతూ సమన్వయం చేసుకుంటూ బంధు కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకం లేకుండా సంపూర్ణంగా శాంతియుతంగా దిగ్విజయం చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ 42% బీసీ రిజర్వేషన్ వచ్చే వరకు, విధివిధానాలు లేని, యుద్ధ ప్రాతిపదికన తీసుకువచ్చిన, బీసీ కులాలకు అన్యాయం చేస్తున్న ఈడబ్ల్యుఎస్ రద్దు అయ్యే వరకు ఈ ఉద్యమాన్ని ఆపేదే లేదని వారు పేర్కొన్నారు. అన్ని పార్టీలు బీసీ బందులో పాల్గొన్నాయి అని అందరంటున్నారు ఎవరికి వ్యతిరేకంగా ఈ ధర్నా చేసినట్లు ఎందుకోసం చేసినట్లు అని పలువురు సర్వత్ర వ్యాఖ్యానాలు చేస్తున్నారు. అన్ని పార్టీలలో అన్ని వ్యవస్థలలో బీసీ కులాలకు చెందిన వ్యక్తులు ఉన్నారు వారందరూ తమకు తమ జాతికి అన్యాయం జరుగుతుందని తాము ఏ పార్టీలో ఉన్నా తమ జాతికే అన్యాయం జరిగితే పార్టీలు, పార్టీల ఎజెండాలను పక్కనపెట్టి కేవలం బీసీ కులాల ఎజెండాను మాత్రమే ప్రధాన అంశంగా తీసుకొని ముందుకు సాగుతామని అందుకోసమే బీసీ కులాల ఐక్య వేదికను ఏర్పాటు చేసుకొని ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని వారు పేర్కొన్నారు. బీసీలకు న్యాయం చేయాల్సింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పాటు రాష్ట్ర దేశ అత్యున్నత న్యాయస్థానాలపై కూడా ఉన్నదని వారికి మా గోడు చేరేవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. కేవలం మాకు జరుగుతున్న అన్యాయం గురించి భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా మా బీసీ కులాలకు అన్యాయం జరుగుతుందని భావించి ఈ రోజు నాడు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డెక్కి గొంతెత్తేమని పేర్కొన్నారు. రాజకీయాల కోసం ఈ బంద్ చేయడం లేదు బీసీ జాతి బవితవ్యం కోసం, ఆర్థిక, రాజకీయ, సాంఘిక, విద్య,వైద్య, సామాజికంగా, న్యాయపరంగా మేమెంతో మాకంత అనే ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.దాదాపు బిసి కులాలు 119 వరకు ఉన్నాయని, ఇందులో కొన్ని కులాల వరకే అన్ని రంగాలలో అరకొర ఆదరణ లభిస్తుందని, అయితే అన్ని కులాలలో ఏబిసి వర్గీకరణ చేసి అందరికీ రిజర్వేషన్లు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని వారు పేర్కొన్నారు. గత డెబ్బై సంవత్సరాలుగా తమ బతుకులలో ఎలాంటి మార్పులు లేవని వారు ఆవేదన వ్యక్తం. ఈ కార్యక్రమానికి విచ్చేసి బందుకు సహకరించిన వ్యాపారస్తులు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యలకు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యల సంఘం నాయకులు నాగయ్య, శేఖర్, బీసీ సంఘాల నాయకులు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని బందును విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, బిజెపి పార్టీ శివరాజు , వడ్ల నందు , కాంగ్రెస్ పార్టీ నుండి ఔటి రాజశేఖర్ అడ్వకేట్ లక్ష్మణ్ ముదిరాజ్ , టిఆర్ఎస్ పార్టీ నుండి పట్టణ అధ్యక్షుడు గోపాల్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ నుంచి జిల్లా అధ్యక్షులు ఆనంద్ , సిపిఐ గోపాల్ రెడ్డి మహిపాల్, బీసీ సంఘాల నాయకులు ముదిరాజ్ సంఘం నాయకులు లక్ష్మణ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్ కురుమ, కృష్ణ ఎక్స్ కౌన్సిలర్, బోండాల శ్రీను , మాజీ సర్పంచ్ కొంపల్లి శ్రీనివాస్ , అంజయ్య ఎంపిటిసి అంజయ్య మాజీ సర్పంచ్ వెంకట దాసు బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బందును విజయవంతం చేయడం జరిగింది.

# దుర్శేడ్ లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్



ప్రజాదర్బార్, కరీంనగర్ :దుర్శేడ్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నదని పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మోసం మాటల గారడి తప్ప వేరే ఏమీ లేదని విమర్శించారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని మిగిలిపోయిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి,మండల ప్రెసిడెంట్ కంరెడ్డి రాంరెడ్డి, గాజుల అంజయ్య, మీసాల సాయిలు, బుర్ర హరీష్ గౌడ్, పాలకుర్తి లక్ష్మన్గౌడ్, కాశిపాక మురళి కృష్ణ, గాజుల శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఎస్లో పార్టీలో చేరిక

ముత్తారం,అక్టోబర్18(ప్రజాదర్బార్)ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సట్ల మొగిలి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో మొగిలి బీఆర్ఎస్ కండువా కప్పించుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసం నింపాయని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ బలమైన ప్రజా ఆధారంతో ముందుకు సాగుతోందని,పార్టీ బలోపేతానికి సట్ల మొగిలి చేరిక తోడ్పాటునిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతుపెద్ది కిషన్ రెడ్డి,మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి,జక్కుల ముత్తయ్య,మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు నూనె కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మతి రవేష్,సీనియర్ నాయకులు పొత్తు పెద్ది రమణారెడ్డి,భూపెల్లి మొగిలి,గట్టు రమేష్,దుబాసి శ్రీనివాస్,కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



# బీసీలను మోసం చేస్తున్న బిజెపి బంద్ లో పాల్గొనడం సిగ్గుచేటు

## 42 శాతం రిజర్వేషన్ల ను తొమ్మిదో షెడ్యూల్లో ఎందుకు చేర్చడం లేదు?

### బంద్ జయప్రదం చేసిన ప్రజలకు అభినందనలు- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



ప్రజాదర్బార్, కరీంనగర్ : రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ కు బిల్లు పంపి 6 నెలలు గడుస్తున్నా బిల్లును ఆమోదించకపోవడం మూలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లోబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీలను మోసం చేసింది ముమ్మాటికి బిజెపి పార్టీ అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేసిన ప్రజానీకానికి అభినందనలు తెలిపారు. పార్లమెంట్లో చట్టం చేయకుండా బీసీలను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్న బిజెపి బందులో పాల్గొనడం సిగ్గుచేటు అన్నారు. సిపిఎం, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీలు ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకే స్థానిక బస్టాండ్ వద్దకు చేరుకొని బస్ డిపో ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం బస్టాండ్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా మార్కెట్ వరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈసందర్భంగా మిల్కూరి వాసుదేవ రెడ్డి, అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూాలి కేంద్ర ప్రభుత్వం ఒకవైపు బీసీ బిల్లు ఆమోదించకుండా దొంగే దొంగ దొంగ అని అర్చినట్లు బీసీల పట్ల ముసలి కన్నీరు కారుస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో స్టే రావడం, సుప్రీంకోర్టులో కూడా నిరాశే ఎదురుకావడం బలహీనవర్గాలను నిరాశపరిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. 42 శాతం బీసీ బిల్లుని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర బిజెపి సర్కార్ స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, ప్రత్యేక ఆర్డినెన్స్ గవర్నర్ కు పంపి మూడు నెలలుగా గడిచినా కూడా సంతకం చేయకుండా కాలయాపన చేయడంతో బీసీ రిజర్వేషన్ల బిల్లు జీ.వో 9 ద్వారా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తే అది నిలబడకుండా పోయిందని దీనికి పూర్తి బాధ్యత కేంద్ర బిజెపి ప్రభుత్వం వహించాలని అన్నారు. సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం బీసీల పట్ల బిజెపి వైఖరి ని ఖండిస్తూ తలకిందుకు, కాళ్లు పైకి పెడుతూ వినూత్న%శీ%గా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం,జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు డి. నరేష్ పటేల్, నాయకులు తిప్పారపు సురేష్, జి. తిరుపతి,గజ్జల శ్రీకాంత్,కొంపల్లి అరవింద్, పుల్లెల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్ డ్రైవర్లు బాధ్యతతో వాహనం నడపాలి - డీఎస్పీ శివరాం రెడ్డి

నల్లగొండ అక్టోబర్ 18 (ప్రజాదర్బార్) ప్రైవేటు స్కూల్ బస్సుల డ్రైవర్లు బాధ్యతతో వాహనాలు నడపాలని నల్లగొండ డిఎస్పి కె శివరాం రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశాలతో నల్లగొండ సబ్ డివిజన్ లోని అన్ని ప్రైవేట్ స్కూల్ బస్సుల డ్రైవర్లతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఇటీవల ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సులు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు గుర్తు చేస్తూ, ఈ ప్రమాదాలలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటనలు మనందరినీ కలిచి వేశాయని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల భద్రత కు సంబంధించి స్కూలు యాజమాన్యం, డ్రైవర్ల ఎంపికలో సరైన రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, అనుభవం ఉన్న డ్రైవర్లను( హెవీ లైసెన్స్ తో పాటు, బ్యాడ్జ్ ఉన్న) నియమించాలని, డ్రైవర్ తో పాటు బస్సులో ఒకరు కేర్ టేకర్ ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు.తప్పనిసరిగా బస్ కు డాష్ బోర్డ్ కెమెరా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఏదేని ప్రమాదం జరిగితే ఆధారం లాగా పనికోస్తుందని సూచించారు.పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు డ్రైవర్ జాగ్రత్తలు పాటించాలని, యూనిఫామ్ ధరిస్తూ సమయ పాలన



పాటించాలని, డ్రైవర్ నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. అదేవిధంగా బస్సులకు అన్ని డాక్యుమెంట్లు విధిగా ఉండాలని, వాహనం మంచి కండిషన్ లో ఉండాలని, నియమాలను ఎవరు ఉ ల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, నడిపితే వారిని పట్టుబడి చేసి జైలుకు పంపడం వాహనం సీజ్ చేయడం ఖాయమని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో వీడియో మరియు ఆడియో ద్వారా అవగాహన కల్పిస్తూ, అనంతరం డ్రైవర్ లతో కలిసి రోడ్డు భద్రతా నియమాల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్లగొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ రాఘవరావు,ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య,టూ టూన్ ఎస్సై సైదులు, జయకర్, నల్గొండ రూరల్ ఎస్సై సైదాబాబు, మరియు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, డ్రైవర్లు సుమారు 150 మంది వరకు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బంద్



మునగాల, అక్టోబర్18(ప్రజా దర్బార్)బీసీ సమాజానికి 42 శాతం రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ అమలును వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మునగాల మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా బంద్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల ప్రతినిధులు, నాయకులు, యువత, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వ్యాపార వాణిజ్య విద్యాసంస్థల్ని పార్టీ నాయకులు కార్యకర్తలు బంధు చేయించారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ మాట్లాడుతూ,బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న 42% రిజర్వేషన్‌ను అమలుచేయాలన్నారు, రాష్ట్రంలోని మొత్తం జనాభాలో బీసీలు మెజారిటీ అయినప్పటికీ, తమ ప్రజాభాగస్వామ్యానికి తగ్గ స్థానాలు, అవకాశాలు లభించకుండా వివక్షకు గురవుతున్నారని రిజర్వేషన్లపై తక్షణమే శాసనసభలో తీర్మానం చేయాలన్నారు,రాబోయే రోజుల్లో బీసీల ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు హెచ్చరించారుఇట్టి కార్యక్రమంలో మునగాల పి ఎస్ ఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, నాగబాబు, దొంగరి శ్రీనివాసరావు, బీసీ మండల ప్రధాన కార్యదర్శి వసంత కుమార్, చీకటి శ్రీను, వేట శివాజీ, తంగెళ్ల పాపారావు, శివ తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి'పై కక్ష సాధింపు తగదు... ఏపీ ప్రభుత్వ దమనకాండపై జర్నలిస్టుల ఆగ్రహం

## టీయూడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో కరీంనగర్ తెలంగాణచౌక్‌లో నిరసన.

ప్రజాదర్బార్ కరీంనగర్:సాక్షి మీడియాపై ఏపీ ప్రభుత్వ కక్ష సాధింపు తగదని, దాడులను తిప్పికొట్టే సమయం వచ్చిందని జర్నలిస్టులు స్పష్టం చేశారు. సాక్షి దినపత్రికపై ఏపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రతీ పాత్రికేయుడు ధైర్యంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణచౌక్‌లో టీయూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డిపై ఏపీ ప్రభుత్వం చూపిస్తున్న దమనకాండను తీవ్రంగా ఖండిస్తూ పాత్రికేయులు నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ఐజేయూ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్, సాక్షి బ్యూరో ఇంచార్జి బి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. నకిలీ మద్యం, అవినీతి, ప్రజాసమస్యలపై వాస్తవాలను వెలుగులోకి తెస్తూ సాక్షి దినపత్రిక ప్రతిరోజూ ప్రజాస్వామ్య బాధ్యతను నిర్వర్తిస్తోందన్నారు. ఇలాంటి ధైర్య వంతమైన జర్నలిజాన్ని అణచివేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కుట్రపూర్వకంగా కేసులు నమోదు చేస్తోందని మండిపడ్డారు. ఇది కేవలం ఒక పత్రికపై కాదని, మీడియా స్వేచ్ఛపై దాడి అని అన్నారు. సాక్షిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, ఏపీ ప్రభుత్వం ఒత్తిడికిలోనై పనిచేస్తున్న పోలీసుల తీరును వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రయోజనాల కోసం జర్నలిస్టులు నిజాలను వెలుగులోకి తెచ్చే క్రమంలో కేసులు పెట్టడం ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె ఉపాధ్యక్షులు ఏలేటి శైలేందర్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి పోలు సంపత్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి రాజశేఖర్. బి. సతీష్, కరస్పాండెంట్ రమణ, సతీష్, ఎలక్ట్రానిక్‌మీడియా రిపోర్టర్లు విజేందర్‌రెడ్డి, సతీష్, కెమెరామెన్లు, కవికుమార్, వినయ్, సుదీర్, సుమంత్, నర్సింగ్, రాదాకృష్ణ, కిరణ్, సాక్షి మీడియా బృందం మంద శ్రీనివాస్, ఆది వెంకటరమణ రావు, సిలివేరి మహేందర్, కొత్త సత్యం, పసుపులేటి శ్రీనివాస్, వివిధ మండలాల రిపోర్టర్లు శ్రీనివాస్, మారుతి, బాలయ్య, లింగమూర్తి, కాంగ్రెస్ నాయకులు, వివిధ దినపత్రికల రిపోర్టర్లు పాల్గొన్నారు.




# వేముల భృగు మహర్షి జన్మదినం సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు అన్నదానం

మెట్పల్లి టౌన్ అక్టోబర్ 18 (ప్రజా దర్బార్) జగిత్యాల జిల్లా మెట్పల్లి లో శనివారం రోజున మెట్టుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెలు మల శ్రీనివాసరావు అధ్యక్షతన లయన్స్ క్లబ్ సభ్యులు వేమల బృగమహర్షి జన్మదినం సందర్బంగా శనివారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్ డిపో ఆవరణలో ఆర్టీసీ కార్మికులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ శనివారం రోజున బీసీ బందు పురస్కరించుకొని ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ కార్మికుల కోసం ఇక్కడ అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ సభ్యులు ఎవరైనా పుట్టినరోజు పురస్కరించుకొని ఇటువంటి సేవ కార్యక్రమాలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంల అధ్యక్షులువెల్మల శ్రీనివాస్ రావు. డిపో మేనేజర్ దేవరాజ్ .జనరల్ సెక్రటరీ సురకంటి జైపాల్ రెడ్డి .క్యాషియర్ వేములవాడ చంద్రశేఖర్. నాంపల్లి వేణుగోపాల్ ఆల్రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ బిల్లు రిజర్వేషన్ పార్లమెంటులో ప్రవేశపెట్టాలి...



శామిర్ పెట,అక్టోబర్ 18 (ప్రజాదర్బార్):తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో42శాతం రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్ట బద్ధత కల్పించాలని మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయలవెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం మూడుచింతలపల్లి ప్రధాన చౌరస్తాలోని వీరారెడ్డి విగ్రహంవద్ద బీసీ బందు ధర్నా నిర్వహించి, దుకాణ సముదాయాల షాపులు మూసివేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నరసింహ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లుకు కట్టుబడి ఉందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో బీసీ బిల్లును ఆమోదిస్తూ చేశారని గుర్తు చేశారు. బీసీల అందరూ ఏకమై బీసీ బిల్లును సాధించుకోవడానికి ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రాజేంద్రప్రసాద్ గౌడ్,జెర్రిపోతుల నరసింహులు, వేణు గోపాల్ రావు, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, బస్వారెడ్డి, ఏంసీపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్,బండి జగనాదం, వైద్యనాథ్,వెంకటరెడ్డి, ఆడెటపు ప్రసాద్,బాల్ నరసింహ,ప్రభాకర్ రెడ్డి,వెంకటేష్ యాదవ్,లక్ష్మణ్, గోపి, కీసర నరసింహులు,తునికి వెంకటేష్,ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛపై దాడిని ఖండించిన పాత్రికేయులు

నిర్మల్, అక్టోబర్ 18(ప్రజాదర్బార్, ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సాక్షి దినపత్రికపై సాగిస్తున్న నిర్బంధకాండను శనివారం నిర్మల్ జిల్లాకేంద్రంలో అన్ని పాత్రికేయ సంఘాలు, నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముక్తకంఠంతో ఖండించారు.స్థానిక ప్రెస్ క్లబ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ..ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన ప్రభుత్వాలే కక్ష సాధింపు చర్యలకు దిగడం దారుణం అన్నారు. వార్తలు రాస్తే పోలీసులతో విచారణ చేయించే ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదని, సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి విచారణ పేరిట నిర్బంధం చేయడం ఖండిస్తున్నామన్నారు. రాజకీయపరమైన కక్ష సాధింపు చర్యలను పత్రికలపై చూపడం సరికాదన్నారు. మరోసారి సాక్షి దినపత్రిక జర్నలిస్టులపై నిర్బంధ కాండ కొనసాగిస్తే నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే( ఐజేయు) టియుడబ్ల్యూజే(143), టీఎస్ జేయూ, టీడబ్ల్యుజెఎఫ్, జాట్, మున్నూరుకాపు జర్నలిస్టు అసోసియేషన్ తదితర పాత్రికేయ సంఘాలతో పాటు నిర్మల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

# కాలానుగుణంగా బంగారం నుంచి బిట్‌కాయిన్ వరకు మారిన దీపావళి గిఫ్టింగ్

హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా దర్బార్) : మరో కొద్ది రోజుల్లో దీపావళి వచ్చేస్తోంది. ఈ క్రమంలో చాలా మంది తమ ప్రియమైన వారికి అలాగే స్నేహితులకు గిఫ్ట్స్ ఇచ్చేందుకు అన్నీ సిద్ధం చేసుకుంటున్నారు. అనేక దశాబ్ధాలుగా దీపావళికి బంగారం లాంటి ఖరీదైన వస్తువులు బహుకరించటం ఆనవాయితీగా భారతీయులు పాటిస్తున్నారు. అయితే ప్రస్తుతం కాలం మారిపోతోంది. చాలా మంది ఒకప్పుడు మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ లాంటివి గిఫ్ట్ ఇచ్చినా ఈ ప్రస్తుతం ట్రెండ్ అనుకరిస్తూ విలువ పెరుగుతున్న బిట్ కాయిన్ లాంటివి బహుకరిస్తున్నారు. పురాతన కాలం నుంచి బంగారం, బంగారు ఆభరణాలు ఆర్థికంగా ప్రజలకు భరోసా ఇస్తూ వస్తున్నాయి. సంపద విలువను పెంచుతున్న, ద్రవ్యోల్బణం నుంచి డబ్బు విలువ కాపాడుతున్న బహుమతి గోల్డ్ ఆర్థిక అస్థిరత సమయంలో బంగారం కంటే మించిన బెస్ట్ హెడ్జింగ్ మరొకటి లేదని దశాబ్ధాలుగా నిరూపించబడింది. కానీ ఇప్పుడు మెల్లగా బంగారం స్థానాన్ని బిట్ కాయిన్ లాంటి క్రిప్టోలు ఆక్రమిస్తున్నాయి. అయితే బంగారాన్ని పూర్తిగా బిట్ కాయిన్ రీప్లేస్ చేయలేదు. అయితే బిట్ కాయిన్ దాని పరిమిత లభ్యత, డిజిటల్ పారదర్శకతతో పాటు దీర్ఘకాలంలో పెరిగే సామర్థ్యం ప్రస్తుతం ప్రజలను ఆకట్టుకుంటోంది. బిట్ కాయిన్ పడిపోతున్నప్పుడు కూడా 2025లో గోల్డ్ రేటు పెరుగుతూనే కొనసాగింది. అయితే ఎక్కువ ఓలటాలిటీ ఉన్నప్పటికీ బిట్ కాయిన్ దాని పతనం కంటే అనేక రెట్లు పెరగటానికి అవకాశాన్ని కలిగి ఉండటం న్యూ ఏజ్ ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటోంది. పెట్టుబడుల్లో 1 శాతం బిట్ కాయిన్ లాంటి క్రిప్టోలకు కేటాయించటం నష్టాలను భారీగా తగ్గించగలిగిందని తేలింది. బ్లాక్ రాక్ లాంటి సంస్థలు కూడా పోర్ట్ ఫోలియోలో 1-2 శాతం మధ్య క్రిప్టోలకు కేటాయించాలని సూచిస్తున్నారు. ఫండ్ మేనేజర్ వాన్ఇసికే గరిష్ఠంగా 6 శాతం వరకు క్రిప్టోలకు ఇన్వెస్టర్లు చోటివ్వాలన్నారు. గోల్డ్ బలమైన ఫౌండేషన్ లాగా ఉంటుండగా దానికి బిట్ కాయిన్ లాంటి క్రిప్టో పెట్టుబడులు ఫ్లెక్సిబిలిటీ, లిక్విడిటీ, అధిక రాబడులను జోడిస్తున్నాయి. అందుకే చాలా మంది బంగారానికి బదులుకు చిన్న క్రిప్టో పెట్టుబడిని బహుమతిగా ఇవ్వటం వారి ఆర్థిక భవిష్యత్తును మెరుగుపరుస్తుందని జియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ చెప్పారు. ఇప్పుడు గోల్డ్, బిట్ కాయిన్ భాగస్వాములుగా మారాయని ఇన్వెస్టర్లు గమనించాలి.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంటులో చట్టం చేయాలి

## బీసీ రిజర్వేషన్లపై బిజెపి మొండి వైఖరిని ఖండించాలి

### సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి

తుంగతుర్తి (ప్రజాదర్బార్)బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంటులో చట్టం చేయాలని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో బిజెపి వ్యవహరిస్తున్న దొంగ వైఖరిని ఖండించాలని సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు సంపెట కాశయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా నాగారంమండల కేంద్రంలో జనగాం -సూర్యాపేట రోడ్డుపై సిపిఎం, న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన వర్గాలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును గవర్నర్, రాష్ట్రపతులు ఆమోదించకుండా బిల్లును పక్కకు పెట్టడం దురదృష్టకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం చేయకుండా అడ్డుకుంటూ తెలంగాణలో మాత్రం బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇస్తామని బిజెపి చెప్పడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డుపడుతుంది బిజెపి ప్రభుత్వమే అన్నారు. 77 ఏళ్ల భారతదేశ స్వాతంత్రంలో వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో సరైన రిజర్వేషన్లు కేటాయించకుండా తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తూ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అనగతొక్కుతున్నారని అన్నారు. తెలంగాణలో రాజుకున్న బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి శగతగిలే విధంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు,రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నదని,బీజేపీ పార్టీ నాయకులు, ఎంఎల్ఏలు, ఎంపీలు,కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు, రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులు రాకుండా బీసీలకు రిజర్వేషన్లు అమలు కాకుండా కేంద్రప్రభుత్వం అడ్డుకుంటున్నటున్నదని విమర్శించారు. దీని ఫలితంగా స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వాయిదా పడ్డాయన్నారు. ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లీగల్‌గా సుప్రీంకోర్టులో పోరాడుతూనే, అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంపై పోరాడితేనే సమస్య పరిష్కారమవుతుందని ఆదిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు సంపెట కృష్ణమూర్తి, గండూజు ధనుంజయ్, గాడుదుల శ్రీనివాస్, నాతి ఉప్పలయ్య, సిపిఎం మండల నాయకులు దేవరకొండ వెంకన్న, గుడిపురివెంకటేశ్వర్లు,గాడిగ బిక్షం, మల్లయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# బేసిక్స్ టు అడ్వాన్సెస్ ఇన్ ఎయిర్‌వే, బ్రీతింగ్ వర్క్‌షాప్ ను నిర్వహించిన కేర్ హాస్పిటల్స్

### -ప్రాణాలను కాపాడే కీలక నైపుణ్యాలను వైద్యులకు అందించడమే లక్ష్యం




హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా దర్బార్) : అత్యవసర, క్లిష్టమైన వైద్య సంరక్షణలో కీలక నైపుణ్యాలను వైద్యులకు అందించి, వారిని మరింత శక్తివంతం చేయాలనే లక్ష్యంతో కేర్ హాస్పిటల్స్, సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా సహకారంతో 'బేసిక్స్ టు అడ్వాన్సెస్ ఇన్ ఎయిర్‌వే, బ్రీతింగ్ వర్క్‌షాప్'ను నిర్వహించిందని కేర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం జోనల్ హెచ్ఓడి, అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కుమార్ వర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ విశాల్ మహేశ్వరి, కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ పాల్గొని మాట్లాడుతూ ప్రాణాలను కాపాడే ఈ కార్యక్రమం ద్వారా వైద్యులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఎయిర్‌వే నిర్వహణ, శ్వాసకోశ మద్దతు వంటి అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన కీలక నైపుణ్యాలను అభ్యసించారని తెలిపారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో రోగుల శ్వాస నిర్వహణలో తాజా పద్ధతులు, ప్రోటోకాల్‌లపై అవగాహన కల్పించడమే ఈ వర్క్‌షాప్ లక్ష్యం అన్నారు. అత్యవసర, క్రిటికల్ కేర్ వైద్యులు, అనస్థీషియా నిపుణులు, ఇంటెన్సివిస్టులు, రెసిడెంట్లకు ఉపయోగపడేలా రూపొందించబడిందన్నారు. ప్రత్యక్ష ప్రదర్శనలు, అనుకరణ ఆధారిత శిక్షణ, నిపుణుల మార్గదర్శక చర్చల ద్వారా అధునాతన స్థాయి వరకు జ్ఞానాన్ని అందించారని తెలిపారు.

# తెలంగాణలో మరో మండల్ ఉద్యమం ప్రారంభం

### -బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా.దాసరి అజయ్ కుమార్ యాదవ్



హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రజా దర్బార్): అగ్రవర్ణ పార్టీలన్నీ బీసీలను మోసం చేస్తూ వస్తున్నాయి గడుపుతున్నాయని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. శనివారం హైదరాబాద్ లో బీసీ బంద్లో పాల్గొన్న అనంతరం ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుండా కాంగ్రెస్, బిజెపి పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో మండల్ ఉద్యమం ప్రారంభం అవుతుందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని, తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించే వరకు బీసీ జన చైతన్య వేదిక, మండల్ ఆశయ సాధన సమితి, బీసీ సంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు అంజి యాదవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బంద్‌కు సంపూర్ణ మద్దతు

ప్రజా దర్బార్ న్యూస్ అక్టోబర్ 18 రాయికోడ్ మండలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ఆధ్వర్యంలోబీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం తలపెట్టిన బీసీ రిజర్వేషన్ బంద్ కు (అక్టోబర్ 18న) బిఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, అదేవిధంగా అన్ని వర్గాల ప్రజానీకం విద్యా, వ్యాపార సంస్థలు అన్ని కూడా బంద్ కు మద్దతు కలపాలని రాయికోడ్ బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ తెలిపారుఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశాలు దక్కాలన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో రాజకీయ, సామాజిక అంశాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగే పరిస్థితులు నెలకొంటాయని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బిజెపిలు దోబూచులాడుతున్నాయని ఆరోపించారు రాజ్యాంగబద్ధంగా అమలు చేయాల్సిందేనని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ ప్రధాన కార్యదర్శి కొల్లూరు శంకర్ వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం మాజీ కో ఆప్షన్ నెంబర్ ఆబేద్ మియా మాజీ సర్పంచ్ లు కిష్టారెడ్డి నాగార్జున సీనియర్ నాయకులు రాజు గ్రామ అధ్యక్షులు మల్లేశం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దీపావళి పండగ వేళ వాహనదారులకు ఎన్‌హెచ్ఏఐ తీపి కబురు




దీపావళి పండగ వేళ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా తీపికబురు చెప్పింది. జాతీయ రహదారులపై అతి తక్కువ ఖర్చుతో ప్రయాణించేందుకు వీలుగా తీసుకు వచ్చిన ఫాస్టాగ్ యాన్యువల్ ప్లాన్ (%ఖీూబుఖ్శ ఖఅఅఋుత్రీ జుూఏం%) విషయంలో కొత్త ఆప్షన్ తీసుకొచ్చింది. ఇక మీకు నచ్చిన వారికి ఈ ఫాస్టాగ్ వార్షిక టోల్ పాస్?ను గిఫ్ట్ గానూ ఇవ్వొచ్చని పేర్కొంది. రాజమార్గ యాప్ ద్వారా ఈ పాస్‌ను బహుకరించవచ్చని పేర్కొంది. యాప్‌లోని యాడ్ పాస్ విభాగంలోకి వెళ్లి మీరు గిఫ్ట్ గా ఇవ్వాలనుకుంటున్న వారి వాహన నంబర్, కాంటాక్ట్ వివరాలు సమర్పించాలి. ఓటీపీ వెరిఫికేషన్ తర్వాత వార్షిక పాస్ యాక్టివేట్ అవుతుందని ఎన్‌హెచ్ఏఐ తెలిపింది. కాగా దేశవ్యాప్తంగా 1150 టోల్ ప్లాజాల వద్ద ఈ ఫాస్టాగ్ యాన్యువల్ పాస్ లు చెల్లుబాటు కానున్నాయి. ఒక్కసారి రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకుంటే ఏడాది కాలం పాటు లేదా 200 ట్రిప్పులు (వీటిలో ఏది ముందు అయితే అది) టోల్ ప్లాజాలు దాటవచ్చని, అలాగే కేవలం ప్రైవేట్ నాన్ కమర్షియల్ వాహనాలకు మాత్రమే ఇది వర్తిస్తుందని ఎన్‌హెచ్ఏఐ పేర్కొంది.

## కవిత వారసుడు పొలిటికల్ ఎంట్రీ,

తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ కుటుంబం నుంచి మరో తరం రాజకీయ ఎంట్రీ ఖాయంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన కవిత ప్రస్తుతం జాగృతి సంస్థ అధ్యక్షురాలిగా తన కార్యాచరణ కొనసాగిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా జరిగిన బీసీ బంద్ కు కవిత మద్దతు ప్రకటించారు. తన మద్దతుదారులతో కలిసి కవిత ధర్నా చేసారు. అయితే, ఆ ధర్నాలో కవిత కుమారుడు ప్రత్యక్షమయ్యారు. బీసీ అనుకూల నినాదాలు చేయటం తో.. ఒక్క సారిగా రాజకీయ చర్చ అటు మళ్లింది. కవిత కుమారుడు ధర్నాలో పాల్గొనటం ఆసక్తి కరంగా మారుతోంది.బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కుమారుడు రాజకీయ ఎంట్రీ ఇప్పుడు చర్చగా మారుతోంది. తెలంగాణ వ్యాప్తంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ బంద్‌కు బీసీ సంఘాలు పిలుపునిచ్చాయి. బంద్ కు మద్దతుగా ఖైరతాబాద్ చౌరస్తాలో జాగృతి నేతలతో కలిసి ధర్నా చేశారు కవిత.ఖైరతాబాద్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఇదిలా ఉండగా... బీసీ బంద్‌లో కవిత పెద్ద కుమారుడు ఆదిత్య కూడా పాల్గొన్నారు. తల్లితో కలిసి ఖైరతాబాద్ చౌరస్తాలో నిర్వహించిన రాస్తారోకోలో పాల్గొన్నారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో.. కవిత కోసం కుమారుడు వచ్చారా.. లేక, రాజకీయంగా తొలి అడుగు నేడు పడిందా అనే చర్చ రాజకీయంగా మొదలైంది.అటు ఏపీలో షర్మిల సైతం తన కుమారుడు రాజకీయ ఎంట్రీకి పావులు కదుపుతున్నారు.

# ఇ.సి విన్యాసాలతో విశ్వసనీయత సాధ్యమా?

భారత ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా) విశ్వసనీయత కోల్పోతున్నదని ప్రపంచ వ్యాపితంగా మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. బీహార్‌లో 'సర్' తతంగంతో మొదలైన ఈ చర్చ ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కర్ణాటకకు సంబంధించి ముందుకు తెచ్చిన వాస్తవాలతో మరింత తీవ్ర రూపం దాల్చింది. ఇందుకు సమాధానం ఇవ్వకపోగా ఇ.సి రాహుల్ గాంధీపైన దాడి ప్రారంభించింది. గడువులు విధించి బెదిరింపులకు దిగింది. మరో వైపున బిజెపి అధినేతలు అధికార ప్రతినిధులు ఇ.సి కన్నా తీవ్రంగా దాన్ని సమర్థించే పని మొదలుపెట్టారు. ఆ విధంగా అనుమానాలకు ఆజ్యం పోస్తున్నారు. ఉదాహరణకు ఇటీవల లండన్ పర్యటన సందర్భంలో రాహుల్ ఫైనాన్షియల్ టైమ్స్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ మొదటిసారిగా దేశంలో ఎన్నికల ప్రక్రియ సందేహాస్పదమై పోయిందనీ, ప్రజల ఆమోదం లేనివారు అధికారం చేపట్టడానికి సాధనమవుతున్నదనీ విమర్శించారు. ఆ వెంటనే బిజెపి నేతలు ఇది దేశ వ్యతిరేకమైన చర్యగా ధ్వజమెత్తారు. ఓట్ చోర్, ఓట్ చోర్‌కీ చౌకీదార్, ఓటు దొంగలకు ఇ.సి రక్షణ వంటి ఆయన నినాదాలు రాజకీయ సంచలనానికి దారితీస్తుంటే అటు బిజెపి రాజకీయంగానూ ఇ.సి చట్ట భాషలోనూ ఎదుర్కోవడానికి తంటాలు పడుతున్నాయి. వాస్తవానికి ఎన్నికల సంఘం ఏం చేసినా అన్ని పార్టీలనూ కలుపుకొని, చర్చించి చేయవలసి వుంటుంది. కానీ ప్రస్తుతం అలాంటివేమీ లేకుండా కేవలం ఏకపక్షంగా ముందుకు పోతున్నది. బిజెపి తప్ప మిగిలిన అన్ని పార్టీలూ వ్యతిరేకిస్తున్నాయంటేనే అది ఎవరికి మేలు చేసే విధంగా వుందో అర్థమైపోతుంది. ఆఖరుకు ఆరెస్సెస్ కూడా మరింత బాహాటంగా ఇ.సి ని వెనకేసుకు వచ్చింది. దేశంలో జనాభా పొందిక మారిపోకుండా చూడటంలో ఇ.సి పాత్ర కీలకమైందని ప్రశంసలు కురిపించింది. కానీ ప్రతిపక్షాల పైన ఇలాంటి ఎన్ని దాడులు చేసినా ఇ.సిపై విమర్శలు ఆగకపోగా కొత్త కొత్త ఆధారాలు లభిస్తున్నాయి. కర్ణాటకలోని మహదేవ్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపునకూ బిజెపి విజయానికి సంబంధం వుందని రాహుల్ వాదించారు. అలాగే అలండ్ నియోజకవర్గంలో 6018 ఓట్ల తొలగింపు కోసం కుట్రపూరితంగా దరఖాస్తులు అందాయని ఆయన సాక్ష్యాధారాలు మీడియాకు అందజేశారు. కాంగ్రెస్ అక్కడ అధికారంలో వుంది గనక తాము కోరినా ఇ.సి నుంచి సరైన సమాధానం రాలేదని కూడా వెల్లడించారు.

**బాధ్యతా రాహిత్యం:** దీనిపై జరగాల్సిందేమిటి? స్వతంత్ర ఎన్నికల పరిశీలకుడు యోగేంద్ర యాదవ్ చక్కగా వివరించారు. మీ యంత్రాంగం లోపభూయిష్టంగా వుంది. తప్పు పేరుతో లేని ఫోన్ నెంబర్‌తో ఒక వ్యక్తి వేల ఓట్ల తొలగింపు కోరవచ్చునని తేలింది. ఆ పని చేసిన వ్యక్తి ఎవరో, పూర్వాపరాలేమిటో తేల్చడానికి ఇ.సి ఎందుకు సహకరించడంలేదు? అని యాదవ్ ప్రశ్నించారు. ఆన్‌లైన్ ద్వారా ఏ వ్యక్తీ ఓట్ల తొలగింపు చేయలేదని ఎన్నికల సంఘం చెబుతున్న మాట ఎంతవరకూ సరైందో తేల్చడం ఎలా? ఒకవైపున మేమే ఈ విషయంలో మొదట ఫిర్యాదు చేశామని ఇ.సి అంటున్నది. ఏ తప్పూ జరక్కపోతే మీరెందుకు ఫిర్యాదు చేయాల్సి వస్తుంది? అని యాదవ్ నిలదీస్తున్నారు. మీరు ఎఫ్ఐఆర్ దాకా వెళ్లి వుంటే రాష్ట్ర సిఐడి 18 లేఖలు రాసినా ఎందుకు జవాబివ్వలేదు? ఆ వివరాలు పంచుకోవడానికి అభ్యంతరమేమిటి? అంటూ యోగేంద్ర యాదవ్ గుప్పిస్తున్న ప్రశ్నలు అర్థవంతమైనవి. తోసిపుచ్చలేనివి. ఆ దొంగ దరఖాస్తులు ఏ నెంబర్ నుంచి వచ్చాయో చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపైనే వుందన్నది నిస్సందేహం. రాహుల్ గాంధీపై రాజకీయ దాడి చేసినా, రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం పవిత్రత గురించి బిజెపి సుద్దులు చెప్పినా ఎవరూ తీవ్రంగా తీసుకోరు. ఎందుకంటే సుప్రీంకోర్టుతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలపైన రోజూ దాడి చేస్తున్నది బిజెపినే. ఈ మధ్యనే ఉపరాష్ట్రపతి విషయంలో కూడా ఏం చేశారో చూశాం. ఎన్నికల సంఘం ఏం చేసినా అన్ని పార్టీలనూ కలుపుకొని, చర్చించి చేయవలసి వుంటుంది. కానీ ప్రస్తుతం అలాంటివేమీ లేకుండా కేవలం ఏకపక్షంగా ముందుకు పోతున్నది. బిజెపి తప్ప మిగిలిన అన్ని పార్టీలూ వ్యతిరేకిస్తున్నాయంటేనే అది ఎవరికి మేలు చేసే విధంగా వుందో అర్థమైపోతుంది. ఆఖరుకు ఆరెస్సెస్ కూడా మరింత బాహాటంగా ఇ.సి ని వెనకేసుకు వచ్చింది. దేశంలో జనాభా పొందిక మారిపోకుండా చూడటంలో ఇ.సి పాత్ర కీలకమైందని ప్రశంసలు కురిపించింది. కానీ ప్రతిపక్షాల పైన ఇలాంటి ఎన్ని దాడులు చేసినా ఇ.సిపై విమర్శలు ఆగకపోగా కొత్త కొత్త ఆధారాలు లభిస్తున్నాయి. కర్ణాటకలోని మహదేవ్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపునకూ బిజెపి విజయానికి సంబంధం వుందని రాహుల్ వాదించారు. భాషలో వుండటం, చర్యలు తీసుకుంటామని బెదిరించడం విమర్శకు గురవుతున్నది.జమిలి జపం మామూలే!: ఇవన్నీ చాలక మోడీ సర్కార్ అసలైన

**సందేహాలతోనే 'సర్':** కర్ణాటక కన్నా ముందు బీహార్‌లో 'సర్' తతంగంతో ఈ వివాదం మొదలైంది. వాస్తవానికి రాజ్యాంగంలో 'సర్' ఊసే లేదు. ఎన్నికల సంఘం నిబంధనల్లోనూ 'సర్'కు ఇంత ప్రాధాన్యత లేదు. బీహార్ 'సర్'పై సుప్రీంకోర్టు కూడా సందేహాలు సవాళ్లు లేవనెత్తింది. నెల రోజుల లోపు 11 పత్రాల్లో ఒకటి చూపిస్తేనే ఓటు హక్కు నిలబడుతుందని బెదిరించిన ఇ.సి ఆధార్ కార్డును ఎందుకు తీసుకోలేదు? ఒకటికి రెండుసార్లు అత్యున్నత న్యాయస్థానం వెంటపడిన తర్వాతనే ఆధార్ కూడా చూపించవచ్చునని అంగీకారం తెల్పింది. ఆధార్ కార్డు దేశంలో నివసిస్తున్నట్టు చెబుతుందే గానీ భారత పౌరులని చెప్పదు. అయితే ఓటు హక్కు పౌరసత్వం లింకు రాజ్యాంగంలో లేదే? ఆ పరీక్ష మరో విధంగా చేయాలి, ఈ రెంటినీ కలిపి మైనార్టీ మతాలపై ద్వేషం, ఓట్ల తొలగింపు చేయాలన్నది సంఘ పరివార్ భావన. ఇ.సి చర్చ కచ్చితంగా ఆ దిశలోనే నడిచింది. సెప్టెంబరు 30న ఓటర్ల తుది జాబితా ప్రకటించాక




మీరు నిబంధనలు ఉల్లంఘించినట్టు తేలితే మేము రద్దు చేయడానికి వెనకాడబోమని సుప్రీంకోర్టు హెచ్చరించింది. అందుకోసం ఆగకుండానే దేశమంతటా సర్ అమలు చేస్తామని ఇప్పుడు ఇసి ఆదేశాలు జారీ చేసింది. వచ్చే జనవరిలోగా ఎన్నికలు జరిగేవన్నీ ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలే, తమిళనాడు, కేరళ, బెంగాల్ వంటివి. తెలంగాణలోనూ 'సర్' అమలు చేస్తామంటున్నారు. ఎ.పి లో వుండటానికి ఎన్‌డిఎ వున్నా 'సర్' ఆఖరుదాకా ఆగకుండా ఇప్పుడే చేసేయాలని టిడిపి కోరింది. కానీ వారు తెలంగాణలో మొదలు పెడుతున్నట్టు కనిపిస్తుంది. మొత్తం ప్రతిపక్షాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి వుండకపోతే ఇ.సి ఇంత సులభంగా దారికి వచ్చేది కాదు. అయినా సాంకేతిక సాకులతో ఎప్పటికప్పుడు పక్కదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తూనే వుంటుందని మర్చిపోరాదు. దేశంలోని ఓటర్లలో సగం మంది ఏ పత్రం చూపించనవసరం లేదని ఇ.సి గొప్పగా ప్రకటించింది. అంటే సగం మంది చూపించాలనే కదా? 2002ను కొలబద్దగా తీసుకోవడమంటే గత ఇరవై ఏళ్లుగా ఓటేస్తున్నవారిని కూడా అనుమానితుల జాబితాలో చేర్చడమే అవుతుంది. సుప్రీం జోక్యం చేసుకోకపోతే మొదట ఇ.సి ఆదేశాల ప్రకారం ఆధార్ చెల్లుబాటయ్యేది కాదు. ఈ నిర్ణయాలన్నీ ఏ దురుద్దేశం లేనివని అనుకోగలమా? ఇప్పటికైనా అన్నీ సక్రమంగా జరిగిపోతాయని విశ్వసించడం ఎలా? సత్సంకల్పమే అయితే తేదీతో సహా 'సర్' ప్రారంభానికి సిద్ధం కమ్మని చెప్పిన ఇ.సి దేశమంతా ఇంత పెద్ద ప్రక్రియ చేసేప్పుడు ముందే అఖిలపక్షం జరిపి సలహాలు, సూచనలు తీసుకుని వుండేది కదా? పైకి ఏమీ అనలేకపోయినా అంతగా మోసే టిడిపి వంటి పార్టీ కూడా కేంద్రం ఆలోచనలనూ ఇ.సి పథకాలను పూర్తిగా బలపర్చడానికి సిద్ధంగా లేదు. పౌరసత్వంతో ముడిపెట్టరాదని స్పష్టంగా చెప్పింది. 'సర్' ముందే పూర్తి చేయాలనీ పారదర్శకంగా జరగాలని అంటున్నది. వైసిపి అధినేత జగన్ మాత్రం రాబోయే స్థానిక ఎన్నికలను కేంద్ర దళాల పర్యవేక్షణలో జరపాలని చెబుతున్నారు.

**రోగమొకటి.. మందొకటి..:** తమాషా ఏమంటే ఓట్ చోరీ, 'సర్' వంటి విషయాలలో విమర్శలను బేఖాతరు చేస్తున్న ఇ.సి ఎవరూ ఇప్పుడు అడగని సంస్కరణలనూ మార్పులు చేర్పులను ముందుకుతెచ్చి హడావుడి చేస్తున్నది. ఇవిఎం లలో వివి ప్యాట్‌లు వంద శాతం వినియోగించాలని, దాని సర్క్యూట్‌లో ఓటు నమోదు తర్వాత వివి ప్యాట్ రావాలని సూచన వస్తే పట్టించుకోవడం లేదు. కానీ అభ్యర్థుల బొమ్మలు రంగుల్లో పెద్ద సైజులో పెట్టడం గొప్ప మార్పుగా చెబుతున్నది. మంచిదే కావచ్చు గానీ అదేమీ కీలకం కాదు. తర్వాత రిజిస్టర్డు పార్టీల జాబితా లోంచి కొన్నిటిని రద్దు చేసింది. గుర్తులనూ అటూ ఇటూ మార్చింది. ఇక ఇప్పుడు పోస్టల్ బ్యాలట్ లెక్కింపులో ముందు వెనకలు చేసి ఇది 30వ సంస్కరణగా ప్రకటించుకుంటున్నది. ఎప్పటి నుంచో పోస్టల్ బ్యాలట్ లెక్కింపు ముందు జరుగుతుంటే దాన్ని మార్చింది ఇసినే. నిరసనల తర్వాతనే ఆచరణలో దాన్ని సవరించుకుంది. బీహార్ ఎన్నికలతో మొదలుపెట్టి ఇవిఎం ల చివరి దఫా లెక్కింపు ముందే పోస్టల్ బ్యాలట్ల లెక్కింపు పూర్తి కావాలని తాజా నిర్ణయం తీసుకుంది. అసలు వదలి కొసరు చూపించినట్టు ఓట్ల చౌర్యం, తొలగింపు, ఇవిఎంల తారుమారు వంటి ఆరోపణలపై సూటిగా చర్చలు చేయకుండా ఇలాంటి వాటితో మురిపించాలనుకుంటే చెల్లుబాటవుతుందా? చాలా సార్లు ఎన్నికల సంఘం సమాధానాలు ప్రకటనలూ కూడా రాజ్యాంగ భాషలో గాక రాజకీయ భాషలో వుండటం, చర్యలు తీసుకుంటామని బెదిరించడం విమర్శకు గురవుతున్నది.

**జమిలి జపం మామూలే!:** ఇవన్నీ చాలక మోడీ సర్కార్ అసలైన ఆలోచన జమిలిపైనా కసరత్తు కొనసాగిస్తూనే వుంది. కొంతమంది మాజీ న్యాయమూర్తులు కూడా ఇందుకు అనుకూలంగా మాట్లాడుతు న్నారు. తాజాగా ఈ అంశంపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఆర్థికవేత్తల అభిప్రాయం సేకరించింది. యుపిఎ హయాంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడుగా పని చేసిన మాంటెక్ సింగ్ అహ్లూవాలియా వ్యతిరేకించారు. జమిలి వల్ల ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందనే వాదనతో ఆయన ఏకీభవించలేదు. ఇప్పటివర కూ జమిలి లేకపోయినా ఆర్థికరంగం బాగానే పనిచేస్తున్నదని ఆయన న్నారు. పైగా ఒకేసారి అన్ని ఎన్నికలు జరపడం వల్ల రాష్ట్ర సమస్యలు మరుగున పడిపోయి ప్రజల అవసరాలు వెనకపట్టు పడతాయని ఆయన అభిప్రాయ పడ్డారు. మరోవైపు బిజెపికి అనుకూలమైన ఆర్థికవేత్త అరవింద్ పనగరియా జమిలిని ఆకాశానికెత్తారు. మాటిమాటికీ ఎన్నికల వల్ల జనాకర్షక పథకాల ప్రకటనలతో ఆర్థిక భారాలు పెరిగిపోతాయని వ్యాఖ్యానించారు.

# రైల్వే జీతం ప్యాకేజీ లో భాగంగా మరణించిన రైల్వే ఉద్యోగి కుటుంబ సభ్యులకు భీమా ప్రయోజనాలు అందజేత

## - దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ అధికారి సిద్ధార్థ కటి చేతుల మీదుగా అందించిన బీమా ప్రయోజనాలు

(ప్రజాదర్బార్ /హైదరాబాద్)దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ అధికారి సిద్ధార్థ కటి సికింద్రాబాద్ రైల్ నిలయం లో జరిగిన సమావేశంలో 22.02.2025 నా మృతి చెందిన దివంగతులైన ప్రధాన కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్గా విధులు నిర్వర్తించే దుర్గేశ్వర రావు కుటుంబ సభ్యులకు 1,04,00,000/..(ఒక కోటి నాలుగు లక్షలు) రూపాయల విలువైన భీమా ప్రయోజనాలను అలాగే 08.01.2025 న మరణించిన ఇంజనీరింగ్ విభాగం లోని దివంగత ఖాన్ జహంగీర్ బేగం సీనియర్ మాలి కుటుంబ సభ్యులకు10,00,000/.. (పదిలక్షల) రూపాయలు విలువైన టర్మ్ ఇన్సూరెన్స్ మొత్తాన్ని అందజేశారు. కెనరా బ్యాంక్ ద్వారా రైల్వే జీతం ప్యాకేజీని ఎంచుకున్నందున, మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఈ ప్రయోజనాలను అందించారు. కెనరా బ్యాంక్ హైదరాబాద్ డిప్యూటీ



జనరల్ మేనేజర్, సికింద్రాబాద్ లోని రైలు నిలయం కెనరా బ్యాంక్ మేనేజర్ రాధిక ల సమక్షంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ కటి మాట్లాడుతూ.. భీమా పథకాల ప్రయోజనాలను పొందడానికి రైల్వే జీతం ప్యాకేజీగా మార్చడం యొక్క ప్రాముఖ్యతను గూర్చి వివరించారు.

# ”స్టాచ్యూ ఆఫ్ యూనిటీ మార్చ్”పేరుతో జాతీయస్థాయి పాదయాత్రలు

## - గుజరాత్ లోని గరం సద్(సర్దార్ పటేల్ పుట్టిన గ్రామం) నుంచి కెవాడియా(కె వాడియా (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) వరకు 150 కిలోమీటర్ల పాదయాత్ర - ఇందులో భాగంగా 150 పిట్ స్టాప్ల ద్వారా భారత సాంస్కృతిక కళా ప్రదర్శనలు - గౌరవ కేంద్రమంత్రితో కలిసి పాదయాత్రలో పాల్గొన నున్న 150 మంది యువ నాయకులు -మహబూబ్ నగర్ ఎం.పీ డీ.కే. అరుణ

మహబూబునగర్, అక్టోబర్ 18(ప్రజాదర్బార్): “స్టాచ్యూ ఆఫ్ యూనిటీ మార్చ్” పేరుతో జాతీయ స్థాయి పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు డీ.కే.అరుణ ప్రజాదర్బార్ ప్రతినిధికి తెలిపారు. గుజరాత్ లోని కరంసద్(సర్దార్ పటేల్ పుట్టిన ఊరు) నుంచి కేవాడియా (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) వరకు 150 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో భాగంగా 150 ఫిట్ స్టాప్ల ద్వారా భారత సాంస్కృతిక కళ ప్రదర్శనలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి తో కలిసి 150 మంది యువకులు ఈ పాదయాత్రలో పాల్గొంటారని తెలిపారు. ప్రతి సాయంత్రం”సర్దార్ గాథ”పేరిట సర్దార్ పటేల్ గారి జీవితం ఆయన చేసిన విజయాలపై ప్రముఖ పండితులు ఉపన్యాసాలు ఇస్తారని తెలిపారు. పాదయాత్ర ప్రాంతాలలో మేరా యువ భారత్, ఎం.ఎస్.ఎస్, ప్రాంతీయ యువ నాయకుల సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ పాదయాత్రలలో పాల్గొన తలచిన (యువత)/ఔత్సాహికులు https://mybharat.gov.in/mega events అనే మై భారత్ హెూటల్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని ఎం.పీ. డీ.కే అరుణ తెలిపారు.భారత తొలి హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలలో భాగంగా ఈనెల 31 నుంచి నవంబర్ 25 వరకు జిల్లాస్థాయి పాదయాత్రలు నిర్వహించ బడతాయని ఎంపీ డీకే అరుణ తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో మూడు రోజులపాటు 8 నుంచి 10 కిలోమీటర్ల మేర పాదయాత్రలు నిర్వహించ బడతాయన్నారు. అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాలకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించబ డతాయని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆ మహనీయుని జీవిత చరిత్రపై ప్రత్యేక సదస్సులు, సమావేశాలు నిర్వహించబడతాయని ఎంపీ డీకే అరుణ తెలిపారు. డ్రగ్స్ రైతు భారత్ పై యువత ప్రతిజ్ఞలు చేయడం జరుగుతుందన్నారు. ఆత్మ నిర్భర్ భారత్



పై ప్రజలతో ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. పలు రకాల సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉంటాయన్నారు. ప్రతిభావంతులకు సర్టిఫికెట్ల ప్రధానం కూడా ఉంటుందన్నారు.

# నారాయణ చెరువుని సందర్శించిన మున్సిపల్ కమిషనర్

మేడ్చల్ అక్టోబర్ 18 (ప్రజా దర్బార్) గుండ్ల పోచంపల్లి పరిధిలోని నారాయణ చెరువుని మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్ గోపాల్ శనివారం రోజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ 2.0 పథకంలో భాగంగా నారాయణ చెరువు ఎంపిక కాబడిందని ఇట్టి చెరువు అభివృద్ధి కి సంబంధించిన విషయాలపై పలువురు అధికారులతో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి డిఐఈఈ దుర్గాప్రసాద్, మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

# బంద్ కు సంపూర్ణ మద్దతు ఇచ్చిన పార్టీలు



ఖానాపూర్, ప్రజాధర్బార్, అక్టోబర్18,కాంగ్రెస్ ,బిఆరెస్ రెండు పార్టీలు బీసీ బందులో పాల్గొన్నారు. రెండు పార్టీల అధ్యక్షుల అధ్వర్యంలో బీసీ 42% రిజర్వే షన్ కల్పించాలని మండల వ్యాప్తంగా సంపూర్ణ మద్దతు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట నియబెట్టుకోవడానికి అసెంబ్లీ లో నిర్ణయం తీషుకొని గవర్నర్ ఆమోదం తెల్పక పోవడంతొ కోర్టులో ఎన్నికలకు స్టే ఇవ్వడం తొ బీసీ మద్దతుగా బంద్ పాటించారుకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి,ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ గూగుల్ లో రామస్వామి నాయక్,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,ఆబోతు అశోక్ యాదవ్, ముస్తఫా, సంపత్,కం దుల సాంబయ్య మరియు క్లస్టర్ బాధ్యులు గ్రామపార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పాయిగూడెం జీపీ భవన శంకుస్థాపన

వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ అక్టోబర్ 18 కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలోని సామాజిక న్యాయం జరుగుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ అన్నారు. శనివారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ కార్యాలయ భవనం వైరా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో బిల్లు ప్రవేశ పెట్టారన్నారు. దానిని ఆమోదించకుండా బిజెపి ప్రభుత్వ ద్వంద వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో పేదల అభివృద్ధి లక్ష్యంగా పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని, వి కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. దానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అప్పాయిగూడెం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలం దానం చేసిన దాతలను వైరా ఎమ్మెల్యే సన్మానించారు. పంచాయతీకి మూడు గంటల స్థలాన్ని దాతలు రమేష్ చంద్రగుప్త ను వైరా ఎమ్మెల్యే శాలవతో సన్మానించారు. దాతల దాతృత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.శ్రీనివాసరావు, తహసిల్దార్ అనంతుల రమేష్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, డిఈ కరుణాకర్ రెడ్డి రాజశేఖర్ కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల,బానోత్ రామ్మూర్తి, బానోత్ దేవ్లా నాయక్, ఇమ్మడి తిరుపతిరావు అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాప్, ధారావత్ వినోద్, గుగులోత్ బీముడు, హానీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు ప్రాజెక్టుల వేగవంతమైన పురోగతి దేశ రైలు అను సంధానములో కీలక పాత్ర పోషిస్తుంది

## - కేంద్ర బుగ్గు బొగ్గు & గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి -సికింద్రాబాద్ లోని రైలు నిలయాన్ని సందర్శించి వివిధ రైలు అభివృద్ధి ప్రాజెక్టుల సమీక్ష నిర్వహించారు

(ప్రజాదర్బార్/హైదరాబాద్) భారత ప్రభుత్వ బొగ్గు అండ్ గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి శనివారం(అక్టోబర్ 18,2025) నాడు సికింద్రాబాద్ లోని రైలు నిలయాన్ని సందర్శించి వివిధ రైలు అభివృద్ధి ప్రాజెక్టులను సమీక్షించారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ, అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, వివిధ విభాగాలకు చెందిన ప్రధాన విభాగాధిపతులు, సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తెలంగాణ ప్రాంతంలో ఓ.ఆర్.బి/ఆర్. యూ. బి,ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ సమస్యల గురించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. తర్వాత, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ జోన్ పరిధిలో కొనసాగుతున్న వివిధ రైల్వే ప్రాజెక్టులు, పురోగతిలో ఉన్న సర్వేలు అలాగే రైలు సేవలపై ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పురోగతిని ప్రదర్శించారు. ఆధునిక సౌకర్యాలు, రైల్వే స్టేషన్లు అలాగే రైలు సేవల యొక్క మెరుగైన నిర్మాణ




రూపకల్పనతో దేశంలో అలాగే ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) మెరుగైన అనుసం ధానాన్ని నిర్వహించడంలో దక్షిణ మధ్య రైల్వే దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. రైలు కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండటానికి కొనసాగుతున్న ప్రాజెక్టులను దశలవారీగా చేపడతామని ఆయన పేర్కొన్నారు. రాబోయే 50-60 సంవత్సరాల వరకు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా దార్శనికతతో తెలంగాణలోని ప్రాజెక్టుల కోసం సమర్పించిన డి.పి.ఆర్ లతో సహా వివిధ ప్రాజెక్టులకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో కేంద్ర ప్రభుత్వం అనేక సొరవలు తీసుకోవడంలో అలాగే తన సహాయాన్ని అందించడంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఇంకా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద చేపట్టబడుతున్న రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధిలో ప్రాజెక్టుల నాణ్యత, ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు, రూపొందించిన నిర్మాణం, మెరుగైన సాంకేతికత, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ యొక్క ప్రధాన పునరాభివృద్ధిని వేగవంతం చేయడంపై ఆయన నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో వివిధ ప్రాజెక్టుల వేగం, రైలు వృద్ధి, సరుకు రవాణా కార్యకలాపాలు, హై స్పీడ్ రైలు, మెరుగైన రైలు అనుసంధానం అలాగే ప్రాంతీయ రింగ్ రైలుపై దృష్టి సారించారు. షెడ్యూల్ ప్రకారం వివిధ ప్రాజెక్టులను అమలు చేయడంలో అలాగే ప్రయాణికుల అవసరానికి అనుగుణంగా ప్రత్యేక రైళ్లను నడపడంలో దక్షిణ మధ్య రైల్వే చేస్తున్న కృషిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ మాట్లాడుతూ.. దక్షిణ మధ్య రైల్వే లో రైలు ప్రాజెక్టులను వేగవంతం చేయడంలో మంత్రి కిషన్ రెడ్డి అందించిన మద్దతు అలాగే సహకారానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో న్యాల్ కల్ బంద్

జహీరాబాద్ అక్టోబర్ 18 (ప్రజాదర్బార్) మండల కేంద్రంమైన న్యాల్కల్ లోశనివారం నాడు స్థానిక బస్టాండ్ ముందు బీసీ సంక్షేమ సంఘం న్యాల్ కల్ మండల అధ్యక్షులు భోజగొండ శివరాజ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. విద్య సంస్థలు దుకాణాలు ఇతర వ్యాపారాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన 42% శాతం బీసీ రిజర్వేషన్ హామీని నిలబెట్టుకోవాలని, ఇచ్చిన హామీని అమలు చేసి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి రాష్ట్ర ప్రజానీకానికి మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయక పోవడం కారణంగానే బీసీల బంద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బంద్ లో భాగంగా శాంతి యుతంగా చేపట్టమని తెలిపారు ఈ రాష్ట్ర ప్రభుత్వనికి చిత్త శుద్ధి ఉంటే మీరు ఈ రోజు బీసీలకు ముంచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జగ్గొండ మారుతీ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాజ్ మిర్జాపూర్ మాజీ సర్పంచ్ బీరప్ప చల్కి అశోక్ బీజేపీ మాజీ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ బీజేపీ మండలం అధ్యక్షులు మల్లేష్ బీజేవైఎం మండలం అధ్యక్షులు విష్ణు పాటిల్ మండలం ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సతీష్ కులకర్ణి మైనారిటీ సభ్యులు అసిఫ్ నర్సప్ప లావేష్ పాటిల్ రాజు యాదవ్ పాండు తదితరులు ఉన్నారు.

## బహిరంగంగా చెత్త పారవేసిన వ్యక్తికి 20వేల రూపాయలు జరిమానా బహిరంగంగా చెత్త పారవేస్తే చర్యలు తప్పవు:- మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్

మేడ్చల్ అక్టోబర్ 18 (ప్రజా దర్బార్) మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో బహిరంగ ప్రదేశంలో చెత్త వేయడాన్ని గమనించిన మున్సిపల్ సిబ్బంది సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకున్నారు. ఈ సంధర్భంగా మున్సిపల్ కమిషనర్ కె.చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ, పరిశుభ్రత నిబంధనలను ఉల్లంఘించి మున్సిపల్ పరిధి (పూడూర్)లో బహిరంగ ప్రదేశంలో చెత్త పారవేసిన కమలేష్ అనే వ్యక్తికి రూ.20,000/- (ఇరవై వేల రూపాయలు) జరిమానా విధించినట్లు తెలిపారు. ఇటువంటి చర్యలు పునరావృతం అయితే మరిన్ని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ పరిశుభ్రతను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం లేదా వ్యర్థాలను అనధికారి కంగా పారవేయ



డం వంటి చర్యలు స్వచ్ఛ భారత్ మిషన్ నిబంధనలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని , చెత్తను కేవలం ఇంటింటికి వచ్చి చెత్త సేకరించే మున్సిపల్ వాహనాలకు మాత్రమే అంధించాలని కోరారు. పరిశుభ్రమైన పట్టణం %-% ఆరోగ్యకరమైన సమాజం ప్రతి ఒక్కరి అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటేషన్ ఇంచార్జ్ రామ్ చందర్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ రెడ్డి, సానిటేషన్ జవాన్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మేక సృజన ని ఘనంగా సన్మానించిన మాజీ జడ్పీటీసీ

బూర్గంపాడు ప్రజాదర్బార్ అక్టోబర్ 18బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని పాండవులు బస్తికి చెందిన మేక పున్న పెద్ద కుమార్తె సృజన రాష్ట్ర స్థాయి అండర్ 19 పుడ్ బాల్ జట్టుకు ఎంపిక అయిన విషయం తెలిసి వారి నివాసానికి వెళ్లి అభినందనలు తెలియజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించిన బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత , బూర్గంపహాడ్ మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని,మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహ రావు, కోట రమేష్, బొల్లు రవి, మాజీ వార్డు మెంబర్ సౌకత్ అలీ, బర్ల సత్యనారాయణ, గ్రామ పెద్దలు పార్టీ నాయకులు, పాల్గొన్నారు .




# దేవగర్ మధరియ.. మార్వార్ జంక్షన్ మధ్య 72 కిలోమీటర్ల గేజి మార్పిడి పనులకు ఫైనల్ లొకేషన్ సర్వే (అంతిమ లొకేషన్ సర్వే) మంజూరు చేసిన రైల్వే మంత్రిత్వ శాఖ

## - ఈ కొత్త ప్రాజెక్టు అంతిమ లొకేషన్ సర్వే మంజూరు కావడంతో ఈ పరిసర ప్రాంత ప్రజలకు అన్ని విధాల లాభం



(ప్రజాదర్బార్ / హైదరాబాద్) దేవగర్ మధారియ.. మార్వార్ జంక్షన్ బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ ప్రాజెక్టుకు అంతిమ లొకేషన్ సర్వే(ఫైనల్ లొకేషన్ సర్వే) ను రైల్వే మంత్రిత్వ శాఖ మంజూరు చేస్తూ ఆమోదం తెలిపింది. దేవగర్ మజారియా నుంచి మార్వార జంక్షన్ వరకు 72 కిలోమీటర్ల రైల్వే లైన్ (బ్రాడ్ గేజ్ ) పనులు అతి తొందరగానే ప్రారంభమవుతాయి. ఈ బ్రాడ్ గేజ్ నూతన రైల్వే లైన్ పూర్తి అయితే దేవగారి మధారియ నుంచి మార్వార్ జంక్షన్ వరకు డైరెక్ట్ రూటు మాత్రమే కాకుండా షార్ట్ రూట్ అని చెప్పవచ్చు. జోద్ పూర్ అండ్ బికనీర్ నుంచి చత్తీస్ గడ్ అలాగే ఉదయపూర్ వరకు ఎంతో దూరం తగ్గడమే కాకుండా ఆయా పరిసర ప్రాంతాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే అవకాశం ఏర్పడుతుం దన్నారు. ఈ పరిసర ప్రాంత ప్రజలకు విద్యా, వైద్యం, వ్యాపారం అతి తక్కువ సమయం, తక్కువ ఖర్చుతో అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రయాణపు ఖర్చుతో పాటు సమయం కూడా తగ్గుతుందన్నారు. రాజు సమంద్, ఉదయపూర్, పాలీ జిల్లాలకు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ అందుబాటులోకి రావడంతో ఇక్కడ సమయంతో పాటు ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు. దేవగర్ మజారియా రైతులు పండించిన పండ్లు కూరగాయలు తదితర వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. దీంతో వారు అతి తక్కువ దూరంలో తమ ఉత్పత్తులను తక్కు వ ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ లాభం పొందే అవకాశం ఏర్పడిందన్నారు. ఈ చుట్టు ప్రక్కల ప్రాంతాలే కాకుండా ఎక్కడైనా విక్రయించుకునే అవకాశం ఏర్పడిందని అన్నారు. ఈ నూతన రైల్వే లైన్ ఏర్పాటు వల్ల భవిష్యత్తులో మార్వా రీజియన్ లో మరిన్ని ఎక్కువ రైళ్లు రాకపోకలు సాగిస్తాయని, దీంతో రద్దీ సమస్య ఉండదని తెలిపారు. ఈ నూతన మార్గం ద్వారా ఢిల్లీ.. ముంబై ఇండస్ట్రియల్ కోరిడార్ (డి.ఎం.ఐ.సి) ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఏర్పడిందన్నారు. అలాగే జోద్ పూర్.. పాలీ పారిశ్రామిక ప్రాంతం లో ఉత్పత్తి రంగం అభి వృద్ధి చెంది లాజిస్టిక్స్ హబ్ గా ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. దీంతో పశ్చిమ భారతదేశం లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా




పెరుగుతాయి అని చెప్పవచ్చు. రవాణా సౌకర్యం మెరు గు పడుతున్న కారణంగా కొత్తగా పరిశ్రమలు స్థాపించేందుకు ఔత్సాహికలు ముందుకు వస్తారని, దీంతో ఈ ప్రాంతం పారిశ్రామిక హక్కుగా మారుతుం దన్నారు. రైతులు పండించిన ధాన్యంతో పాటు, పారిశ్రామికవేత్తలు ఉత్పత్తి చేసిన ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు కోర్టులు, రైళ్ల అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంత మార్కెట్ దేశ వ్యాప్తంగా ఉన్న మార్కెట్లతో అనుసంధానం చేయబడు తుందన్నారు. కుంభాల గర్ కోట, చార్భుజా టెంపుల్, ద్వారకా దీష్ దేవాలయం (కార్ కాగ్రోలీ) లాంటి (పుణ్యక్షేత్రాలు) పర్యాటక కేంద్రాలు మరింత అభివృద్ధి చెంది దేశ నలుమూలల నుండి యాత్రికులు వచ్చి దర్శించుకునే అవకాశం ఏర్పడిందన్నారు. 969 కోట్ల రూపాయలతో నిర్మించ బడనున్న ఈ నూతన ప్రాజెక్టు, నాథ్ ద్వారా.. దేవగర్ మజారియా బ్రాడ్ గేజ్ కన్వర్షన్ ప్రాజెక్ట్ బిల్, గారాసియా, సేహారియ లాంటి ట్రైబల్ కమ్యూనిటీలకు విద్యా, ఆరోగ్య పరిరక్షణ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొంది వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుం దన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ఇవ్వడం పట్ల కఠినంగా వ్యవహరించనున్న భారతీయ రైల్వే

## - కొన్ని సోషల్ మీడియా గ్రూపులలో పండుగలు సీజన్లో తప్పుడు సమాచారాన్ని ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు :భారతీయ రైల్వే శాఖ

(ప్రజాదర్బార్/హైదరాబాద్)సాంఘిక మాధ్యమాలలో తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని దక్షిణ మధ్య రైల్వే హెచ్చరించింది. భారతీయ రైల్వేల గురించి సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాలు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టి స్తున్నారు అని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. పండుగల సీజన్ లో కొన్ని సోషల్ మీడియా గ్రూపులలో రైల్వే ల గురించి తప్పుడు సమాచారం ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిం చడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ హెచ్చరించారు. ఇలా తప్పుడు సమాచారం అందిస్తున్న 20 సోషల్ మీడియా గ్రూపులను గుర్తించడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో సంఘ వ్యతిరేక సమాచారం ఉంచుతూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయబడుతుందని తెలిపారు. ఇలా గుర్తించిన 20 సోషల్ మీడియా గ్రూపులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసేందుకు రంగం సిద్ధమైంద న్నారు. సోషల్ మీడియా వినియోగిస్తున్న వారందరూ అలాంటి తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని, అవస రమైతే అలాంటి గ్రూపుల నుండి డిలీట్ కావాలని సూచించారు. నిజాలు తెలుసుకోకుండానే రైల్వే స్టేషన్లు, రైలు కార్యకలాపాలు తదితర అంశాలకు చెందిన తప్పుడు వార్తలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగిందన్నారు. ప్రయాణికులు కేవలం రైల్వే శాఖ విడుదల చేసిన ప్రకటనలు మాత్రం నమ్మాలని, ఎట్టి పరిస్థితుల్లో సోషల్ మీడియా గ్రూపులలో వచ్చిన సమాచారాన్ని నమ్మకూడదని ఆయన హెచ్చరించారు.

# లోకేశ్వరం మండల కేంద్రంలో కానరాని బీసీ బంద్ ప్రభావం...

లోకేశ్వరం అక్టోబర్ 18 (ప్రజా దర్బార్ )తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఇటీవల హైకోర్టు స్టే విధించడం పట్ల బీసీ సంఘాల ఐక్యవేదిక శనివారం తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు, అన్ని పార్టీల నాయకులు అందరూ బందుకు మద్దతు తెలిపినప్పటికీ లోకేశ్వరం మండల కేంద్రంలో మాత్రం ప్రైవేటు విద్యా సంస్థలు మినహాయించి బంద్ ప్రభావం ఎక్కడా కనిపించకపోవడం విడ్డూరంగా మారింది. వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు యధావిధిగా కొనసాగాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు గానీ, బీసీ సంఘాల నాయకులు గానీ ఎవరు కూడా ఇక్కడ బంద్ కు మద్దతు తెలపకపోవడంతో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# ఈవీఎం గోదామును సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్...

ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి అక్టోబర్18:జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ గోదాంను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం సందర్శించి పరిశీలించారు. ప్రతి నెలా నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ గోదాంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ వ్యవస్థ, అగ్నిమాపక పరికరాల లభ్యత, విద్యుత్ వ్యవస్థ, యంత్రాల నిల్వ విధానం తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యంత భద్రతతో సంరక్షించబడాలని, గోదాం పరిసర ప్రాంతంలో అనధికారిక ప్రవేశం జరగకుండా కఠిన చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యంత్రాల రికార్డులు సక్రమంగా నిర్వహిస్తూ, అవస రమైనప్పుడు సులభంగా గుర్తించగలిగే విధంగా వర్గీకరణ చేయాలని సూచించారు. అదేవిధంగా గోదాం వద్ద అగ్నిమాపక పరికరాలు సమయానికి పనిచేస్తున్నాయా, భద్రతా సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారా అనే విషయాలను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు.

